



# విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 31-01-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 124 పేజీలు : 8 వెల : 1 రూపాయి





# మాట తప్పను.. మడమ తిప్పను..



- ఆయిల్‌పామ్ రైతులకు రూ.76 కోట్లు విడుదల
- తెలంగాణ రైతులతో సమానంగా ధర చెల్లింపు
- మాట నిలుపుకున్న సీఎం జగన్
- ఆనందోత్సాహాల్లో రైతులు, రైతు సంఘాలు

అమరావతి: మరో హామీని నిలబెట్టుకుని తాను మాట తప్పనని మరోసారి నిరూపించారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆయిల్‌పామ్ రైతులకు ఇస్తామన్న నిధులు విడుదల చేశారు. తెలంగాణతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లా పెదవేగి ఫ్యాక్టరీలో ఆయిల్‌పామ్ నూనె రికవరీ శాతం 1.72 శాతం తక్కువ ఉంటోంది. తెలంగాణ రైతులతో సమానంగా మన రైతులకు చెల్లిస్తామని వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో 2018 నవంబర్ నుంచి 2019 అక్టోబర్ వరకు ఒక్కో టన్నుకు ఎంత వ్యత్యాసం ఉందో లెక్కించి.. ఆ మేరకు నష్టపోయే మొత్తాన్ని రైతులకు చెల్లించాలని హార్టీకల్చర్ కమిషనర్ చిరంజీవి చౌదరీ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ధరలో వ్యత్యాసం ఏడాదికి రూ.76.01 కోట్లుగా నిర్ణయించి ఆ మొత్తాన్ని ఆయిల్‌పామ్ కంపెనీలకు జమ చేసి రైతులకు చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించింది.

**ఆనందోత్సాహాల్లో రైతులు, రైతు సంఘాలు**

మద్దతు ధర విషయంలో తమను ఆదుకోవడంపై జాతీయ ఆయిల్‌పాం రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ క్రాంతికుమార్‌రెడ్డి, ఏపీ ఆయిల్‌పాం రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొబ్బా వీరరాఘవరావులు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. నిధుల విడుదలకు కృషి చేసిన మంత్రి కన్నబాబు, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు చెప్పారు. జాతీయ స్థాయిలో ఆయిల్‌పామ్‌కు కనీస మద్దతు ధర వర్తింపజేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణతో సమానంగా ధర చెల్లించడంపై రాష్ట్రంలోని ఆయిల్‌పామ్ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెదవేగిలోని

తరువాయి 2లో..

## అహింస, సత్యాగ్రహం, సర్వోదయ కోసం
# పునరంకితమవుదాం



దేశంకోసం ప్రాణాలర్పించిన అమరులకు నివాళులు

మహాత్మా గాంధీకి సీఎం జగన్ ఘననివాళి



అమరావతి: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం తన నివాసంలో మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం అందించిన గొప్ప నాయకుడు మహాత్మాగాంధీ ఆయన ట్విటర్‌లో స్మరించు కున్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన బోధనలైన అహింస, సత్యాగ్రహం, సర్వోదయ కోసం పునరంకితమవుదామని సీఎం వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. అదేవిధంగా దేశంకోసం ప్రాణాలర్పించిన అమరులకు ఆయన నివాళులర్పించారు.

## ‘పెండింగ్ గ్రాంట్లను విడుదల చేయండి’

**రాష్ట్ర అభివృద్ధికి వైఎస్సార్ సీపీ వినతి**



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇవ్వాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోమారు కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. అదే విధంగా రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ గ్రాంట్లను విడుదల చేయాలని కోరింది. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో గురువారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో పేర్కొంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి, లోక్‌సభా పక్షనేత మిథున్‌రెడ్డి సహా పలువురు విపక్ష నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన వైఎస్సార్ సీపీ తొమ్మిది అంశాలను లేవనెత్తింది. ‘రెవెన్యూ లోటు గ్రాంట్ కింద రాష్ట్రానికి రావాల్సిన 18,969 కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేయాలి. వెనకబడిన జిల్లాలకు రూ. 23 వేల కోట్లు ఇవ్వాలి. పోలవరం ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన 3,283 కోట్ల రూపాయలను కేంద్రం రీయింబర్స్‌మెంట్ చేయాలి.

తరువాయి 2లో..

## శాంతి, అహింసలే
# మహాత్మాగాంధీ ఆయుధాలు

**రాజ్‌ఘాట్ వద్ద ఘననివాళులు**

మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ప్రముఖులు నివాళులర్పించారు. యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ గాంధీ సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. శాంతి, అహింసలే ఆయుధాలుగా మహాత్మాగాంధీ పోరాటం చేశారని మన్మోహన్ అన్నారు. గాంధీని హత్యకు విద్వేషమే నేడు వర్ధిల్లుతోందని కాంగ్రెస్ పార్టీ బీజేపీపై విమర్శనాస్త్రలు ఎక్కుపెట్టింది.

## విశాఖ ఇమేజ్‌ను దెబ్బతీయాలని చంద్రబాబు కుట్రలు



**రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్**

విశాఖపట్నం : విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసే విధంగా టీడీపీ నేతలు బురదజల్లుతున్నారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ విమర్శించారు. పరిపాలనా రాజధానికి విశాఖ అనువైన నగరమని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం

తరువాయి 2లో..

## ఏపీలో పరిపాలన, అభివృద్ధి వికేంద్రీకరణ
# ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష

**మంత్రి కురసాల కన్నబాబు**



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన, అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజల ఆకాంక్ష అని మంత్రి కురసాల కన్నబాబు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిందే చేస్తారని ఆయన స్పష్టం చేశారు. ఎనిమిది నెలల కిందటే చంద్రబాబును, టీడీపీ పార్టీని ప్రజలు భోగి మంటల్లో వేశారని విమర్శించారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కన్నబాబు అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మూడు రాజధానుల విషయంలో చంద్రబాబు చేస్తున్న విమర్శలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘విశాఖపట్నంలో తుఫాన్లు వస్తాయంటున్నారు.. మరి ఇతర ప్రాంతాల్లో రావా? ముంబై, చెన్నై నగరాలు సముద్ర తీరం వద్దే ఉన్న విషయం చంద్రబాబు అండ్ టీంకు తెలియదా? ఎల్లో మీడియా అడ్డు పెట్టుకుని చంద్రబాబు విష ప్రచారం చేస్తున్నారు. అమరావతిలో ఇటీవలే భూకంపం వచ్చింది. మరి భూకంపంవచ్చే ప్రాంతంలో చంద్రబాబు రాజధాని ఎందుకు పెట్టారు?’అని మంత్రి కురసాల కన్నబాబు ప్రశ్నించారు.

ఇక తాజాగా ఆంధ్రప్రదేశ్ కార్య

## రాష్ట్రాభివృద్ధికి
# టీడీపీ అడ్డంకి

- చైనాలో చిక్కుకుపోయిన తెలుగు వాళ్లను వెనక్కి తీసుకొస్తాం
- నగరి ఎమ్మెల్యే ఆర్.కె. రోజా



తిరుపతి: మూడు రాజధానుల ఏర్పాటు, మండలి రద్దుపై నగరి ఎమ్మెల్యే రోజా స్పందించారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆమె అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె చంద్రబాబు వ్యాఖ్యలను దుయ్యబట్టారు. రాష్ట్రాభివృద్ధికి టీడీపీ అధినేత అడ్డు తగులుతున్నారని ఆరోపించారు.

తరువాయి 2లో..




విగ్రహ విధ్వంసుకులను అరెస్టు చేయకుంటే

## ఆమరణ దీక్షకు దిగుతా

**పరిపూర్ణానంద స్వామి**



తూర్పుగోదావరి: శ్రీపీఠం పీఠాధిపతి స్వామి పరిపూర్ణానంద స్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. పిఠాపురంలో దేవతా విగ్రహాలు ధ్వంసం చేసిన ముఠాను అరెస్ట్ చేయాలన్నారు. వారి ఇళ్లు జప్తు చేసి కొత్త విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. చర్యలు తీసుకోకపోతే రోడ్డుపై ఆమరణ దీక్షకు దిగుతామని స్పష్టం చేశారు.

తరువాయి 2లో..



# శివలింగపురం పాఠశాలలో ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు

## క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలి - మండల విద్యాశాఖ అధికారి యల్.బి.వెంకట్రావు





అనంతగిరి శివలింగపురం పాఠశాలలో క్రీడా దినోత్సవ సందర్భంగా విద్యార్థులతో అనంతగిరి మండల విద్యాశాఖ అధికారి ఎల్.బి.వెంకట్రావు

అనంతగిరి : అనంతగిరి మండలంలో అనేక క్రీడాంశాల్లో పాఠశాలలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లలకు క్రీడలు నిర్వహించారు .ముఖ్యంగా ఈ క్రీడల్లో ముఖ్యభాగం అయినా కబడ్డీ, కోకో, వాలీబాల్, యోగ, టెన్నికాయిట్ మొదలగు క్రీడాంశాల్లో ఆరో తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు బాలబాలికలకు పోటీలను నిర్వహించారు, పాఠశాలలో పై క్రీడాంశాల్లో గెలుపొందిన క్రీడాకారులకు స్థానిక శివలింగపురం పాఠశాల మైదానంలో ఫైనల్స్ పోటీలు గురువారం ఉదయం తేదీ 30 తారీఖున జరిగాయి, ఈ పోటీలను నిర్వహించడంలో ముఖ్యపాత్ర వహించిన మండల విద్యాశాఖాధికారి యల్.బి వెంకట్రావు ఏటిడబ్ల్యూ సూర్యనారాయణ ప్రధాన పాత్రలు పోషించారు, అలాగే ఈ పోటీలను ఘనంగా నిర్వహించడానికి ఈ క్రీడాంశాల్లో ప్రథమ, ద్వితీయ ,గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను మండల విద్యాశాఖ అధికారి బహుకరించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి వి ప్రసాద్ బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమమునకు మండల విద్యాశాఖ అధికారి యల్ బి వెంకట్రావు,ఏటిడబ్ల్యూ సూర్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్థానిక పి డి, ఎం రఘురాం గారు మరియు ఆశ్రమ పాఠశాల పిడిఎస్,లు , పీఈటిలు సీఆర్పీలు, అధిక సంఖ్యలో క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మండలస్థాయిలో ఆటలపోటీలు ప్రారంభం



భీమునిపట్నం: భీమిలి మినీ స్టేడియంలో క్రీడా దినోత్సవం సర్వశిక్షాణాఅబియన్ నిర్వహణలో భీమిలి మండల స్థాయిలో నిర్వహిస్తున్న ఆటల పోటీలను గురువారం ఎంపిడిఓ పి.వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడస్ఫూర్తి ని కలిగివిద్యార్థులు మంచి ప్రతిభ చూపి దినోత్సవాన్ని విజయవంతము చేయాలని కోరారు. భీమిలి మండలంలో 45 ప్రభుత్వ ప్రైవేటు యూపీ ఉన్నత పాఠశాలల్నుండి సుమారు 700 మంది విద్యార్థులు హాజ రయ్యారు ఈ పోటీలలో వాలీబాల్ కబడ్డీ ఖోఖో టెన్నికాయట్ యోగా తదితర అంశాలలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఇఓ కె.ఎ. బాలామణి పిఇటిలు జాన్ రబ్బీ, నల్లా శ్రీను, వెరిపండా సురేశ్, వెంకట రెడ్డి, లలిత్ కుమార్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి



భీమునిపట్నం : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా భీమిలి బీచ్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి వై.సి.పి నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శిల్లా కరుణాకర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగ రావు, వాసుపల్లి కొండబాబు, అప్పికొండ అప్పల నాయుడు, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, రామ సూ రప్పాడు, సంజీవ్, ఆర్.ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అక్షరాభ్యాసాలు

నర్సీపట్నం : జ్ఞానసరస్వతీదేవి ఆలయంలో గురువారం సామూహిక అక్షరాసాబ్యాసాల కార్యక్రమాలు నిర్వహించారు. దేవా లయంలో ఉదయం 5 గంటల నుంచి ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు, అక్షర పూజలు, సరస్వతి హోమం, లలితా సహస్ర పారాయణం, హరిభజన కార్యక్రమాలు నిర్వహించారు.

# మార్చి 25న రాష్ట్రంలో 25 లక్షల మంది పేదలకు జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ



పెద్దాపురం : మార్చి 25 న రాష్ట్రంలో 25 లక్షల మంది పేదలకు జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయించారని ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు.గురువారం పట్టణంలో స్థానిక డీఎస్పీ కార్యాలయం దగ్గర ఉన్న ఇరిగేషన్ కు సంబంధించిన 5.50 ఎకరాల స్థలంలో నాలుగు గ్రామాలకు చెందిన 549 మంది లబ్ధిదారులకు ఉగాది నాటికి పంపిణీ చేయనున్న లే అవుట్ వేసిన స్థలాలను ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి మరియు జాయింట్ కలెక్టర్ జి.లక్ష్మీశతో కలిసి పరిశీలించారు.ఈ పరిశీలన అనంతరం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మార్చి 25 నాటికి రాష్ట్రంలో25 లక్షల మంది ఇళ్ళు లేని పేదలకు ఇళ్ళ పట్టాలను పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్దమైందని తెలిపారు.అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ ఇళ్ల పట్టాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారని అన్నారు.కేవలం ఇంటి స్థలం పేరు మాత్రమే కాకుండా స్థలం ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి రాష్ట్రంలో ఉన్న ప్రతీ గ్రామం మరియు పట్టణంలో ఉన్న లబ్ధిదారుల నుండి అంగీకార పత్రాన్ని తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గతంలో 1970 నుండి 2019 వరకూ అసైన్ మెంట్ పట్టా ఇచ్చేవారని,దానికి భిన్నంగా ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ ఖర్చులు భరించి లబ్ధిదారునికి ఒక్క రూపాయికే రిజిస్ట్రేషన్ చేయించి జగనన్న పట్టా అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఈ రిజిస్ట్రేషన్ పట్టా అందించడం ద్వారా లబ్ధిదారుడు భవిష్యత్ లో ఏవైనా రుణాలు తీసుకోవాలంటే ఉపయోగపడుతుందని,అదేవిధంగా 5 సంవత్సరాల తర్వాత అప్పటికి ఉన్నదానికంటే మంచి ఇంటిని కొనుక్కోవడానికి అమ్ముకునే విధంగా ఈ రిజిస్ట్రేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో దాదాపు 3 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు.ఆర్థికంగా వెనుకబడి ఉన్న ప్రతీ ఒక్కరూ ఉన్నత స్థితికి చేరడానికి నవరత్నాల సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టడం జరిగిందని,తద్వారా రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.త్వరలో ముఖ్యమంత్రి నిర్వహించనున్న రచ్చబండ కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సభలో ఇళ్ల స్థలం లేని నిరుపేదలు ఉన్నారా అని అడిగే ప్రశ్నకు లేదనే సమాధానం కోసం ప్రభుత్వ యంత్రాంగం క ృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశానికి ముందు తాటిపర్తి,పులిమేరు,జి.రాగంపేట మరియు గుడివాడ క్లస్టర్ గ్రామలకు చెందిన లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఆయా గ్రామాల నుండి ఈ స్థలానికి రావడానికి అంగీకారమా అని ప్రశ్నించగా,వారు అంగీకారం తెలుపుతూ చేతులు పైకెత్తారు.అదే విధంగా లబ్ధిదారులు సంతకం చేసిన అంగీకార పత్రాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీకి చదివి వినిపించి,అంగీకార పత్రాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ కి లబ్ధిదారులు అందజేశారు.తూర్పుగోదావరి జిల్లా రాష్ట్రంలో మంచి సుందరమైన జిల్లా అని,ఈ జిల్లాలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడంలో జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్,ఏజిసి,రెవెన్యూ, తదితర శాఖల అధికారులు మంచి స్థలాలను కేటాయించారని, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీగా వారిని అభినందిస్తున్నానని తెలిపారు.

# భీమిలిలో మహాత్మాగాంధీ 72వ వర్ధంతి



భీమునిపట్నం : తెలుగుదేశం పార్టీ భీమిలి మరియు తగరపువలస డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు, తమ్మిన.సూరిబాబు ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 72వ వర్ధంతి సందర్భంగా భీమిలి బీచ్ లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ ఆంగ్లేయుల చెర నుండి భారతదేశానికి విముక్తి కల్పించిన మహోన్నతమైన వ్యక్తి జాతిపిత మహాత్మాగాంధీ అని బ్రిటిష్ వారిని గడ గడ లాడించిన గాంధీ భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు పోరాట మహిమ కారణంగా మనదేశానికి స్వాతంత్ర్య%శీ% వచ్చిందని, ఇలాంటి మహానుభావుడు మన దేశంలో పుట్టడం మన భారతీయుల అద ృష్టమని, ప్రతీ ఒక్కరు స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన మహాను భావులను ఒకసారి స్మరించుకోవాలని అప్పుడే వారి ఆత్మకు శాంతి చేకూరుతుందని గంటా నూకరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, చురకల రమణ, మారోజు సంజీవకుమార్, రవ్వ వెంకటరావు, పిట్టా వెంకట రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే భీమిలి బిజెపి అర్బన్ అధ్యక్షుడు సత్తరపు వాయునందనరావు ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక బీచ్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భీమునిపట్నం అర్బన్ జనరల్ సెక్రెటరీ రాజ్ పురోహిత్ కుమార్, ట్రెజరర్ పి.భరత్ కుమార్, నగర మహిళా మోర్చా కార్యదర్శి పరిమళ , పి.రాజేంద్ర ప్రసాద్, ఎస్. ప్రసాద్, మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్. కృష్ణారావు ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హిందీ ప్రేమీ మండలి గౌరవ అధ్యక్షుడు గంటా.నూకరాజు గాంధీ పటంనకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీ తన జీవితాన్ని స్వాతంత్ర్య పోరాటానికి అంకితం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మాట తప్పను.. మడమ తిప్పను..

ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీని ఆధునీకరించి రికవరీ శాతాన్ని పెంచాలని, ప్రస్తుత సిబ్బందిని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. ఆయిల్‌పామ్ గెలలు టన్నుకు కనీస మద్దతు ధర రూ.12 వేలుగా నిర్ణయించాలని కోరుతున్నారు.

రాష్ట్రంలో 1.75 లక్షల హెక్టార్లలో సాగు

2018 నవంబర్‌లో టన్నుకు వ్యత్యాసం రూ.629, డిసెంబర్‌లో రూ.623, 2019 జనవరిలో రూ. 590, ఫిబ్రవరిలో రూ.624, మార్చిలో రూ.605, ఏప్రిల్‌లో రూ.617, మేలో రూ.573, జూన్‌లో రూ.571, జూలైలో రూ.572, ఆగస్టులో రూ.610, సెప్టెంబర్‌లో రూ.621, అక్టోబర్‌లో రూ.619గా ఖరారు చేసింది. రాష్ట్రంలో సుమారు 1.75 లక్షల హెక్టార్లలో ఆయిల్‌పాంను రెండు లక్షల మంది రైతులు సాగుచేస్తున్నారు. దాదాపు 15 లక్షల టన్నుల దిగుబడి వస్తోంది. తెలంగాణలోని అశ్వారావుపేట ఆయిల్ ఫ్యాక్టరీలో వచ్చే రికవరీ శాతానికీ పెదవేగి ఫ్యాక్టరీలో రికవరీకి తేడా ఉంటోందని కొన్నేళ్లుగా రైతులు ఆందోళన చేస్తున్నారు. ఈ తేడా వల్ల తాము నష్టపోతున్నామని రైతులు జగన్‌కు ఫిర్యాదు చేశారు. రైతుల్ని ఆదుకుంటామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు నిధుల్ని విడుదల చేసినట్టు ఉద్యాన శాఖ కమిషనర్ తెలిపారు.

## 'పెండింగ్ గ్రాంట్లను విడుదల చేయండి'

పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనా వ్యయం రూ. 55,548 కోట్లను ఆమోదించాలి. రాజధాని నగర అభివ ృద్ధి కోసం గ్రాంట్‌గా రూ. 47,424 కోట్లు ఇవ్వాలి. రామాయపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంటుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలి. రాష్ట్రానికి పారిశ్రామిక ప్రోత్సాహకాలు, పన్ను రాయితీలు కల్పించాలి'' అని వైఎస్సార్ సీపీ కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

## ఆమరణ దీక్షకు దిగుతా

మతిస్థిమితం లేని వ్యక్తికి.. దేవతల విగ్రహాలు మాత్రమే ధ్వంసం చేయాలని అనిపించిందా?.. రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు కనబడలేదా? అని పరిపూర్ణానంద స్వామి ప్రశ్నించారు. ఇవాళ విగ్రహాలే కదా అని వదిలేస్తే.. రేపు హిందువుల ఇళ్లల్లో చొరబడి విధ్వంసాలు సృష్టిస్తారని పేర్కొన్నారు.

## ఏపీలో పరిపాలన, అభివృద్ధి వికేంద్రీకరణ ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష

నిర్వాహక రాజధానిగా విశాఖపట్నం మెట్రోపాలి టన్ ఏరియాలో సముద్రానికి దూరంగా ఉన్న వాయవ్య ప్రాంతం సరిగ్గా సరిపోతుందని రాజధాని ప్రాంతంపై సిఫారసుల కోసం ఏర్పాటైన నిపుణుల కమిటీకి నేతృత్వం వహిస్తున్న విశ్రాంత ఐఏఎస్ అధికారి జీఎన్ రావు స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## రాష్ట్రాభివృద్ధికి టీడీపీ అడ్డంకి

చంద్రబాబు ఎంత అడ్డు పడినా మూడు రాజధానుల ఏర్పాటు ఆగదని, మండలి రద్దును కూడా అడ్డుకోలేరని రోజా తెలిపారు. చంద్రబాబుకు అమరావతిపై చిత్తశుద్ధి ఉంటే.. తాను సీఎంగా ఉన్నప్పుడే నోటిఫికేషన్ ఎందుకు విడుదల చేయలేదని ఏపీఐఐసీ చైర్‌పర్సన్ ప్రశ్నించారు.

శ్రీసిటీ నుంచి టీసీఎల్ కంపెనీ తరఫున శిక్షణ కోసం వుహాన్ వెళ్లిన వారిలో 58 మంది అక్కడే చిక్కుకుపోయారు. వీరిలో ఎక్కువ మంది తెలుగు వారే. చైనాలో చిక్కుకున్న వారి తల్లిదండ్రులను కలిసిన రోజా.. ఈ విషయమై సీఎం జగన్‌తో మాట్లాడానని తెలిపారు. వుహాన్‌లో చిక్కుకున్న తెలుగు ఇంజినీర్ల పరిస్థితి దారుణంగా ఉందని.. తమను స్వదేశం తీసుకెళ్లాలని వారు సోషల్ మీడియా ద్వారా కోరుతున్నారని రోజపా తెలిపారు.

చైనాలో చిక్కుకున్న వారిని ఏపీకి తీసుకురావడం కోసం సీఎం జగన్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని రోజా తెలిపారు. చైనాకు విమాన సర్వీసులను పునరుద్ధరించిన వెంటనే వారిని స్వస్థలాలకు తీసుకొస్తామన్నారు.

## విశాఖ ఇమేజ్‌ను దెబ్బతీయాలని చంద్రబాబు కుట్రలు

చంద్రబాబు నాయుడు విశాఖపట్నం ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడి ప్రజాప్రతినిధులు అమరావతి అభివృద్ధికి వ్యతిరేకర్కాదని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీయాలని చూస్తే చరిత్ర క్షమించదని అవంతి హెచ్చరించారు. గురువారం సాయంత్రం ఇక్కడ ఆయన మీడియాతో ఆయన మాట్లాడుతూ.. మీకు చేతులెత్తి నమస్కరిస్తున్నా.. విశాఖపై విషం చిమ్మొద్దు అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖపై చంద్రబాబు నాయుడు కుట్రలు చేస్తున్నారు. ఈ ప్రాంతం పరిపాలనా రాజధాని కాకుండా కుటిలయత్నం చేస్తున్నారు. రాజధానిపై జీఎన్‌న్ రావు కమిటీ సమర్పించిన నివేదికను వక్రీకరిస్తూ టీడీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రెండు కళ్ల సిద్ధాంతంతో ప్రజలను మోసం చేయవద్దు. వికేంద్రీకరణ బిల్లుపై శాసన మండలిలో చంద్రబాబు ఎలా వ్యవహరించారో రాష్ట్ర ప్రజలంతా చూశారు. టీడీపీ మూడు గ్రామాల ప్రజల అభివృద్ధికే పరిమితమైంది. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయాలనేది మా ప్రభుత్వ లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌కు ఆయువుపట్టు విశాఖ నగరం. ఈ ప్రాంతంపై చంద్రబాబుకు ఎందుకు అంత కక్ష. విశాఖలో పేదలందరికీ ఇంటి స్థలాలు అందిస్తున్నాం అని తెలిపారు.

# ఘనంగా సినీ సంగీత విభావరి




విశాఖపట్నం: డ్రీమ్ మ్యూజిక్ ఎంటర్టైన్మెంట్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన హిందీ తెలుగు సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. గురువారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమాన్ని సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సన్ మూర్తి మాట్లాడుతూ కళకు ఎల్లలు లేవని, కళాకారుడిగా జీవించడం గొప్ప వరం అని పేర్కొన్నారు. పులకించని మది పులకించు అనే పేరిట నిర్వహించిన ఈ సంగీత విభావరిలో గాయకులు ఎస్ భాను ప్రసాద్, వసంత లక్ష్మి, శైలజ, నేరెళ్ల రమేష్, రామ్, సుబ్రహ్మణ్యం తదితరులు వివిధ గీతాలను ఆలపించి ఆద్యంతం అలరించారు. కార్యక్రమంలో నగరానికి చెందిన సంగీత సంస్థల ప్రతినిధులు మెలోడీ సత్యనారాయణ, ఎం.వి.ఆర్ నాగేశ్వరరావు, ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన పెంపొందించుకోవాలి

## రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్

శ్రీకాకుళం: కుష్ఠు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ పిలుపునిచ్చారు. ఎచ్చెర్ల మండలం ముద్దాడలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం కుష్ఠు వ్యాధి నివారణ అవగాహన కార్యక్రమం స్పర్శ జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ పాల్గొన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన సమాజం నెలకొనాలని ఆయన పేర్కొన్నారు. విద్యా,వ్యవసాయం, వైద్యానికి ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ప్రజలకు చేరువగా పాలన సాగిస్తూ పారదర్శక వ్యవస్థను నెలకొల్పుతున్నారని చెప్పారు. సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థతో పరిపాలన కట్టు దిట్టం చేయడమే కాకుండా ప్రజలవద్దకు పాలన చేర్చారని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సుఖ, సంతోషాలతో ఉండాలని ముఖ్య మంత్రి కోరుకుంటున్నారని చెప్పారు. అమ్మ ఒడి, రైతు భరోసా వంటి కార్యక్రమాలతో రైతులు, తల్లుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసి వారికి ఆర్థికంగా భరోసాను చేకూర్చుతున్నారని పేర్కొన్నారు. వెయ్యి రూపాయలు దాటిన చికిత్సలను ఆరోగ్య శ్రీ లో చేర్చారని తెలిపారు. బాపూజీ కుష్టు వ్యాధిగ్రస్తులకు ఎంతో సేవలు చేశారని పేర్కొంటూ కుష్ఠు వ్యాధిగ్రస్తుల పట్ల సమాజం గౌరవ భావం కలిగి ఉండాలని, చిన్నచూపు చూడరాదని పిలుపునిచ్చారు. కుష్ఠువ్యాధి అంటువ్యాధి కాదని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్యకర వాతావరణం నెలకొల్పడం ద్వారా వ్యాధి భారీన పడకుండా ఉండవచ్చని చెప్పారు. దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతను అందిస్తుందని అందులో భాగంగా రూ.5 వేలు పింఛను ఫిబ్రవరి 1 నుండి అందిస్తుందని చెప్పారు. కుష్ఠువ్యాధిగ్రస్తులకు వ్యాధి పూర్తిగా నయం అయ్యే వరకు మందులు అందించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మండలంలో అధికంగా మత్స్యకారులు ఉన్నారని, ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని మంత్రి చెప్పారు. ఉగాది నాడు రాష్ట్రంలో ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.

# జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నివాళి



విశాఖపట్నం: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జివియంసి ప్రధాన కార్యాలయపు దగ్గరగల బాపూజీ విగ్రహానికి పూలదండలు వేసి మహాత్మునికి హృదయపూర్వకమైన అంజలిని ఘటించారు. ఈ కార్యక్రమాలలో అదనపు కమిషనర్ ఎ.వి.రమణి మాట్లాడుతూ గాంధీజి అనుసరించిన మార్గము ఆందరికీ ఆదర్శనీయమైనదని, ఆ మార్గంలోనే నడవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో అదనపు కమిషనర్ వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు వెంకటేశ్వరరావు, పర్యవేక్షక ఇంజనీర్లు వినయకుమార్, రాజరావు, శ్యామసన్‌రాజు, గణేష్‌కుమార్, జోన్-1, 2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జివియంసి ఎ.ఓ.(అడ్మిన్) ముత్యాలరావు, వివిధ విభాగాల సిబ్బందిపాల్గోని, బాపూజి గాంధీకి హృదయపూర్వక అంజలీని ఘటించారు.

# పౌరసత్వ బిల్లుపై వ్యతిరేక ర్యాలీ




మధురవాడః కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పౌరసత్వ బిల్లును వ్యతిరేకిస్తూ మైనారిటీ, వామపక్ష నేతలు భారీ ర్యాలీ చేపట్టారు. సీఏఏ, ఎన్ఆర్సి, ఎన్‌పిసిపై ప్రవేశపెట్టిన నూతన పౌరసత్వ బిల్లు వెంటనే రద్దు చెయ్యాలని వామపక్ష నేతలు, మైనారిటీ, మరియు క్రైస్తవ సంఘాలు మహా విశాఖ ఐదవ వార్డు కొమ్మాది కూడలి నుంచి ఎండాడ వరకు సుమారు 500 మందితో వ్యతిరేక నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉన్నటువంటి ఈ బిల్లును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ముస్లిం మైనారిటీలపై కావాలనే ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని సెక్యులర్ దేశంగా ఉన్న భారతదేశంలో కులమతాలకు విరుద్ధంగా తీసుకున్న ఈ బిల్లును తక్షణమే రద్దు చేయాలని కోరారు. ఈ ర్యాలీలో వామపక్ష నేతలు మరిపిల్ల పైడ్రాజు, డి అప్పలరాజు, మైనార్టీ నేత ఎండి అహమద్, షేక్ సుభాని, క్రైస్తవ సంఘం నుంచి పాల్, భాస్కర్ రావు , పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సత్యమే ఆభరణం కావాలి

## వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య క్రిష్ణమోహన్



ఆంధ్ర విశ్వకళాపరిషత్: సత్యమే ఆభరణంగా, అహింసయే ఆయధంగా సమాజంలో ప్రతీ వ్యక్తి సాగితే శాంతి స్థాపన సాధ్యపడుతుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఏయూలోని మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రపంచ శాంతికి అవసరమైన సత్యం, అహింస సిద్దాంతాలను మహాత్ముడు అందించారని అన్నారు.

దేశ ప్రజలను ఏకతాటిపై నిలపి, స్వాతంత్ర్య సముపార్జన దిశగా నడిపించిన విధానం మరువలేమన్నారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.సత్యనారాయణ, టి.వినోద రావు, ఎం.ప్రమీల దేవి, కె.వి రమణమూర్తి, ఎస్.సుమిత్ర, గాంధీ అధ్యయనకేంద్రం సంచాలకులు ఆచార్య టి.శోభశ్రీ, డాక్టర్ ఎస్.హరనాథ్, పి.విశ్వనాధం, ఏ.బి.ఎస్.వి రంగారావు, టి.షారోన్ రాజు, అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1న రావలమ్మపాలెంలో శ్రీ అక్కలమ్మ పేరంటాలు తీర్థం

సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి పంచాయతీలో రావలమ్మపాలెం గ్రామంలో ఫిబ్రవరి 1వ తేది శనివారం అక్కలమ్మ పేరంటాలు తీర్థ మహోత్సవం జరుగును అని గ్రామ నిర్వాహకులు జక్కాన సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ప్రతి సంవత్సరం రథసప్తమి రోజున అక్కలమ్మ పేరంటాల తీర్థం నిర్వహిస్తున్నారు, ఈ సంవత్సరం కూడా అదేరోజున నిర్వహిస్తున్నారని తెలిపారు. శనివారం ఉదయం 6 గంటల నుండి అక్కలమ్మ పేరంటాలకు ధూప ,దీప ,నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అనంతరం స్వామి గరిడిలతో, చిటికెల భజనలతో భారీ మందుగుండు సామాగ్రి తో తీర్థం అతి వైభవంగా నిర్వహించబడును సాయంత్రం 6 గంటలకి కొత్త పెంట వారిచే మాయాబజార్ ( శశిరేఖ పరిణయం) అను సంస్కృత కార్యక్రమం నిర్వహించబడును అని తెలిపారు కావున చుట్టుపక్క గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొంటారని కోరారు.

## నేడు విద్యుత్ సరపరా ఉండని ప్రాంతాలు

మధురవాడః మహా విశాఖ పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను 33/11కెవి పీడర్‌కు సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు ఎబి స్విచ్ మరమ్మతులు కారణంగా ఈ రోజు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆర్ హెచ్ కాలనీ, బాబా కాలేజీ ఏరియా, సౌండ్స్ అండ్ సౌండ్స్ లేఔట్, సిద్దార్థ నగర్ లేఔట్, సాయి బాబా టెంపుల్, హౌసింగ్ బోర్డు కాలనీ, శంభువానిపాలెం తదితర ప్రాంతాలల్లో జోన్-3 డివిజనల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించ వలసినిదిగా అదనపు ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఆనందపురం ప్రాంతంలోని ఆనందపురం, వేములవలస, చందాకా, గొట్టుపల్లి, ఏనుగులపాలెం, తరులవాడ, గుడిలోవ, పాలవలస పంచాయతీ ప్రాంతం, ఎమ్మార్వో ఆఫీస్, పెద్ది పాలెం, బంటుపల్లి వారి కల్లాలు తదితరాల ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అదనపు ఇంజనీర్ ఏ సురేష్ కుమార్ తెలిపారు.

# విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటించాలి

## రాష్ట్రపతికి పోస్టు కార్డులు పంపిన వై.యస్.ఆర్.యస్.యు.



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రప్రదేశ్ పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా విశాఖపట్టణానికి పరిపాలనా రాజధానిగా ప్రకటించాలని, మూడు రాజధానులు కావాలని వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి.కాంతారావు ఆధ్వర్యంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ దగ్గర వున్న పోస్టుబాక్స్‌లో ఉత్తరాలను రాష్ట్రపతికి సుమారు 1,000మంది విద్యార్థులు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశాఖ తూర్పు నియోజక సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి విశాఖపట్టణాన్ని పరిపాలనా రాజధానిగా ప్రకటించడం అభినందనీయమని, ఉత్తరాంధ్ర ప్రజల ఓట్లతో మూడు సార్లు గెలిచిన వెలగపూడి రామక్రిష్ణ బాబు ఉత్తరాంధ్ర ప్రజలకు వెన్నుపోటు పొడవటం దారుణమన్నారు.

విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బి.కాంతారావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల ఓట్లతో గెలిచిన ఉత్తరాంధ్ర ఎమ్.ఎల్.ఏ., ఎమ్.ఎల్.సి.లు ప్రజల మనోభావాలను గౌరవించకపోవడం దారుణమన్నారు. యువజన విభాగం నగర అధ్యక్షులు కొండా రాజీవ్‌గాంధీ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల ఓట్లతో గెలిచిన దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు గౌరవించకుంటే భవిష్యత్‌లో తెలుగుదేశం పార్టీని ఉత్తరాంధ్రలో భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్రకార్యదర్శులు కుమారస్వామి, ఎమ్.సురేష్, ఎస్.కుమారస్వామి, బి.జోగారావు, కె.ధీరజ్, విద్యార్థి నాయకులు, సిహెచ్.క్రాంతికిరణ్, రంజిత్, సాయికృష్ణ, నిషేక్, వెంకటేష్, రంజిత్, శివ, తరుణ్, మాధవరెడ్డి, చైతన్య, లాలాక్రిష్ణ, త్రినాధ్ మరియు అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా విశాఖ నగర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరాం తన కార్యాలయంలో గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు పోతన్న రెడ్డి, నెక్కంటి సత్తిబాబు, రాజు, నరేంద్ర, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గీతం ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం



సాగర్‌నగర్: స్థానిక మధురవాడలోని గణేష్ నగర్ మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం యునిట్ విభాగం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిభిరం గురువారం ప్రారంభం అయింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ యువత సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మానవ సంబంధాల ప్రాధాన్యతను అర్దం చేసుకోవాలన్నారు. ఏ రంగంలో ఉన్నా సమాజం పట్ల బాద్యతను మరవకూడదన్నారు. గీతం విద్యార్థులు పాఠశాలలను దత్తతకు స్వీకరించి నిరంతర కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో స్ఫూర్తి నింపుతున్నారని కొనియాడారు.

కార్యక్రమంలో గీతం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మహ్మద్ కె.ఎన్.చిష్టి, పి.రాజు విద్యార్థి కో-ఆర్డినేటర్ల కె.మనోజ్ డి.హర్షతేజ, ఆర్.సంపత్ కుమార్ , వి.ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.100 మందికి పైగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు రోజంతా పాఠశాల విద్యార్థులతో గడిపి వారికి వివిధ పోటీలను నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. బాలికలకు ఆరోగ్య పరమైన సూచనలు చేశారు. పాఠశాల ఆవరణంలో గోడలపై విజ్ఞానాన్ని పెంచే రంగుల చిత్రాలను గీశారు.

# సత్యం, అహింస గాంధీ ఆయుధాలు

## వైకాపా నగర పార్టీ అధ్యక్షుడు వంశీ కృష్ణ శ్రీనివాస్



మద్దిలపాలెం : విశాఖపట్నం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ 72వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర పార్టీ అధ్యక్షుడు వంశీ కృష్ణ శ్రీనివాస్ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సత్యం, అహింస ఆయుధాలుగా చేసుకొని మనకు ఆదర్శంగా నిలిచారన్నారు. గాంధీ కలలు నెరవేర్చుటకు అందరం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అదనపు కార్యదర్శిలు రవి రెడ్డి, ఎన్.కృష్ణ రాజు, మొల్లి అప్పారావు, మాజీ కార్పొరేటర్ పి.ఎల్.ఎన్. పట్నాయక్, పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు పీలా వెంకటలక్ష్మి, బుగత నరసింగరావు, వార్డు అధ్యక్షులు గిరి బాబు, పీలా నాయుడు, రత్నం, వెంకటలక్ష్మి, నాయకులు గేదల రమణ, మధు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆద్వర్యంలో సంతకాల సేకరణ




అనకాపల్లి: వైఎస్ఆర్‌సిపి పట్టణ యువజన విభాగం అద్యక్షులు జాజుల రమేష్ ఆద్వర్యంలో ఉడ్‌పేట షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఒక రాజధాని వద్దు మూడు రాజధానులు ముద్దు అనే అంశంపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా విశాఖపట్నాన్ని ఎగ్జిక్యూటీవ్ రాజధానిగా ప్రజలు కోరుకుంటున్నారని, పోస్టుకార్డుల మీద రాసి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అడ్రాస్ కి పోస్ట్ చేసారు. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, కొణతాల మురళీకృష్ణ, హాజరై ప్రారంభించారు. ముందుగా మహాత్మ గాంధి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, గైపూరి రాజు, ఆళ్ల ప్రవీణ్, మళ్ల రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.



ది రైట్స్ ఆఫ్ పరసన్స్ విత్ డిజేబుల్ యాక్ట్ 2016 ప్రకారం రావలసిన హక్కులపై వి.పి.టి. డిజేబుల్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రసిడెంట్ అయన మైలిపిల్లి నాగప్రసాద్, అసోసియేషన్ సభ్యులు విపిటి చైర్మన్ రామ్‌మోహన రావును కలవటం జరిగింది. దీనిపై చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ, తనదైన సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**సిగ్నలింగ్ & టెలికమ్యూనికేషన్ పని**

ఇ-టెండరు ప్రకటన నెం. ST-C-VSKP-3EI-B-P-B-OT-94, తేదీ. 25.01.2020

**పని పేరు:** భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిశా రాష్ట్రములలో ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్‌లో KK లైను నందు కొత్తవలస-కోరాపుట్ సెక్షన్ మధ్య డబ్లింగ్‌నకు సంబంధించి బొడ్డవర (BDVR), పద్మా (PFU) మరియు భేజా (BHJA) స్టేషన్లు వద్ద ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ (HOT స్టాండ్ బై) యొక్క సిగ్నలింగ్ & టెలికమ్యూనికేషన్ పని యొక్క డిజైన్, సప్లయి, ఎరాక్షన్, టెస్టింగ్ & కమీషనింగ్ చేయుటతోపాటు ఫేజ్ వారి వర్కింగ్.

**పని విలువ సుమారు:** ₹ 9,24,37,692/-, బయానా: ₹ 6,12,200/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 11,800/-, పని పూర్తి చేయు కాలం: 18 నెలలు.

**టెండరు ముగింపు/తెరచు తేదీ & సమయం:** 17.02.2020న 1200 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి పదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు (నిర్మాణం) కోరాపుట్.

PR-116/CC/19-20


# సత్యనిష్టతో విధులు నిర్వర్తించాలి



విశాఖపట్నం: మహాత్ముని అడుగుజాడల్లో నడచి, సత్యనిష్టతో విధులు నిర్వర్తించి ప్రజాసేవ చేయుటయే అంకితభావంతో అధికారులు కృషి చేయాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కోన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం జివియంసి ప్రధానకార్యాలయంలో బాపూజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు శాంతి మార్గాన్ని చూపిన మహాత్మగాంధీ ఆలోచనలు నేటి సమాజానికి అవసరమన్నారు. జివియంసి అధికారులు సిబ్బంది రెండు నిమిషాలు పాటు మౌనం పాటింపచేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఏ.వి.రమణి, వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు వెంకటేశ్వరరావు, ఛీఫ్ సిటీప్లానర్ విద్యుల్లత, జి.సత్యనారాయణ జాయింట్ డైరక్టర్ (అమృత్), ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, అసిస్టెంట్ డైరక్టర్ హార్టికల్చర్ దామోదరరావు, వివిధ ఇంజనీరింగ్ విభాగాల పర్యవేక్షక ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, గణాంక అధికారి, జివియంసి ఎ.ఓ. (అడ్మిన్) ముత్యాలరావు, వివిధ విభాగాల సిబ్బందిపాల్గోని, బాపూజి గాంధీకి ఘననివాళిని అర్పించారు.

# జాతిపితకు ఘననివాళి



మదురవాడ : మహా విశాఖ 5వ వార్డు చంద్రంపాలెం బాపూజీ కళామందిరం వద్ద మహాత్మా గాంధీ 72వ వర్ధంతి కార్యక్రమం వైస్సార్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అహింసా మార్గంలో పోరాడి స్వాతంత్రం సాధించిన వ్యక్తులలో మహాత్మా గాంధీ ప్రముఖుల అని కొనియాడారు, నేటి సమాజంలో ఎలాంటి సమస్యనైనను అహింసా మార్గంలోను, శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, నేటి తరం యువత గాంధీ మార్గంలో నడుచుకోవాలని పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమంలో పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా కృష్ణం నాయుడు, పిళ్ళా అప్పన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## నాయకుల విద్వేష ప్రచారం

ర్మాణాత్మక పద్ధతిలో ప్రచారం సాగించడం వల్ల ఉద్రిక్తతలకు తావుండదు. ప్రజల సమస్యలు కూడా పరిష్కారమవుతాయి. అంతేకానీ ఉద్రిక్తతలు రెచ్చగొట్టడం ద్వారా గెలువాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యవ్యవస్థకే ప్రమాదకరం. బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉన్న జాతీయ రాజకీయ పక్షం. అందువల్ల ఈ పార్టీ అనుసరించే విధానాలు ఇతర రాజకీయపక్షాలకు అదర్శంగా ఉండాలె. ఢిల్లీలో పోలింగ్ జరుగడానికి దాదాపు పది రోజులు ఉన్నది. ఈ లోగా అన్నిపక్షాలు ఉద్రిక్తలు పెరుగకుండా సంస్కారవంతంగా ప్రచారం సాగించాలె.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకులు ప్రజలను రెచ్చగొట్టే రీతిలో మాట్లాడటం తీవ్ర అభ్యంతరకరం. ఈ నాయకుల విద్వేష ప్రచారం ఎంత స్థాయికి దిగజారిందీ అంటే ఎన్నికల కమిషన్ ఇద్దరు నాయకులను స్టార్ క్యాంపెయినర్స్ స్థాయి నుంచి తొలిగించాలని బీజేపీని ఆదేశించింది. ఈ ఇద్దరు నాయకులలో ఒకరు సాక్షాత్తూ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ కాగా, మరొకరు బీజేపీకి చెందిన పార్లమెంటుసభ్యుడు పర్వేశ్ సాహిబ్ సింగ్. వీరు స్టార్ క్యాంపెయినర్లు కాకున్నా సాధారణ ప్రచారకర్తలైనప్పటికీ, పరుషపదజాలంతో ప్రత్యర్థులపై విరుచుకుపడకుండా జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది. కేంద్ర ఆర్థిక సహాయమంత్రి అయిన అనురాగ్ ఠాకూర్ ఈ నెల 27వ తేదీన ఢిల్లీలోని ఒకసభలో అనుచరులను ఉద్దేశించి దేశ్‌కే గద్దారోంకో, గోలీ మారో... అనే అసభ్యకరమైన నినాదాలు ఇచ్చారు.

బీజేపీకి చెందిన ఎంపీ పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో- ఢిల్లీలో పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న వారి పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అక్కడ (షహీన్ భాగ్‌లో) లక్షలమంది వచ్చి చేరారు. ఢిల్లీ ప్రజలు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలె. వారు మీ ఇండ్లలోకి వచ్చి మీ అక్కా చెల్లెండ్లపై, బిడ్డలపై లైంగికదాడి చేసి హత్య చేస్తారు అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధికారానికి వస్తే గంట సేపట్లో నిరసనకారులను లేకుండా చేస్తామని అన్నారు. తాము అధికారానికి వస్తే నెల రోజుల్లో తమ నియోజకవర్గంలోని ప్రభుత్వ భూమిలో ఉన్న ఒక మసీదుకు చెందిన ప్రార్థనాలయాలను అన్నింటినీ కూల్చివేస్తామని కూడా ఆయన అన్నారు. కశ్మీర్‌లో మంటలంటుకున్నాయి. అక్కడ తల్లులు, అక్కా చెల్లెండ్లమీద లైంగిక దాడి జరిగింది. కేరళలో, ఉత్తరప్రదేశ్‌లో, హైదరాబాద్‌లో కూడా ఇదే జరిగింది అంటూ ఆయన మాట్లాడిన తీరు దిగ్భ్రాంతికరంగా ఉన్నది. బీజేపీ నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడమొక్కటే కాదు, మొత్తం ప్రచారసరళే అభ్యంతరకరంగా ఉన్నది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఓట్లు తెచ్చుకోవడానికి ప్రజలను రెచ్చగొట్టే వ్యూహాన్ని బుద్ధిపూర్వకంగా ఎంచుకున్నట్టు కనిపిస్తున్నది. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని షహీన్ భాగ్‌లో నెలరోజులుగా సాగుతున్న నిరసన దేశవ్యాప్తంగా సాగుతున్న ఆందోళనలకు కేంద్రబిందువుగా మారింది. ఈ నిరసనలను దేశద్రోహమైనవిగా చిత్రీకరించడం తో పాటు ఢిల్లీలో ఓట్లు తెచ్చుకోవాలనే వ్యూహా న్ని బీజేపీ అమలు చేస్తున్నది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎన్నికల ప్రచారంలో షహీన్ భాగ్ నిరసనలకు వ్యతిరేకంగా మాట్లాడుతు న్నా రు. ఆయన ప్రసంగానికి ముందే కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ అభ్యంతరకరమైన నినాదాలు ఇచ్చారు. అదే సభలో ఆయన చప్ప ట్లు చరుస్తూ నినాదాలివ్వడం, మిగతా నాయకులు కూడా అక్కడ ఉండటం గమనార్హం. సోషల్ మీడి యా ద్వారా కూడా ఢిల్లీ ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమం సాగుతున్నది. ఒక నాయకుడు ఈ ఎన్నికలను భారత్‌కు పాకిస్థాన్‌కు మధ్య సాగుతున్న పోరాటంగా చిత్రీకరించారు. నిరసనకారులను పాకిస్థాన్ ఏజెంట్లుగా పేర్కొనడం, ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు కేజ్రీవాల్‌ను వారితో జతకట్టడం ఈ ప్రచారం లక్ష్యం. కేజ్రీవాల్ (బొమ్మ) మెడలో పుర్రెల మాల వేయడం, బస్సుల దగ్ధమవుతున్న దృశ్యాలు మొదలైనవన్నీ మొత్తం గా గమనిస్తే సమాజాన్ని మత ప్రాతిపదికన విభజించి, ఒక వర్గం ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమం సాగుతున్నదని తెలిసిపోతుంది.

ప్రజాస్వామ్యవ్యవస్థలో నిరసనలు తెలుపడం నేరం కాదు. ప్రభుత్వ నిర్ణయాలు తమకు నచ్చకపోతే ఏ వర్గమైనా వ్యతిరేకిస్తుంది. వివిధ రూపాలలో నిరసనలు తెలుపడంతో పాటు ఆ అంశాన్ని చర్చకు పెడుతుంది. శాంతియుత నిరసనలను సాగించడంలో తప్పేమీ లేదు. రాజకీయపక్షాలు ఎన్నికలలో పరస్పరం పోటీ పడినప్పటికీ అవేమీ శత్రుపక్షాలు కాదు. కేజ్రీవాల్ ఐదేండ్ల పాటు ఢిల్లీలో అధికారంలో ఉండి ప్రజల మధ్యకు వస్తున్నారు. ఈ ఐదేండ్లలో తాము సాధించినది ఏమిటో చెప్పుకుని ఓట్లు అడగడం మంచి పద్ధతి.

## తల్లులు స్వచ్ఛందంగా నగదు అందజేయడం హర్షణీయం

### పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ జెట్టి శంకరరావు



తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్‌కు నగదును అందజేస్తున్న తల్లులు

నర్సీపట్నం : పాఠశాలల్లో పారిశుద్య నిర్వహణ కొరకు స్వచ్ఛంధంగా విద్యార్థుల తల్లులు నగదును అంద జేయడం హర్షణీయమని నర్సీపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(మెయిన్) తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ జెట్టి శంకరరావు అన్నారు. గురువారం జిల్లా విద్యా కమిషన్ ఆదేశాల మేరకు విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అమ్మఒడి పథకంతో ప్రతి విద్యార్థి తల్లి అకౌంట్‌లో నేరుగా రూ.15వేలు జమ చేయడం మంచి విషయమన్నారు. అదే విధంగా పారిశుద్ధ్యం పనుల నిమిత్తం రూ.15వేలలో ఒక వెయ్యి రూపాయలను తల్లిదండ్రుల కమిటీకి అందజేయాలని ముఖ్యమంత్రి సూచన మేరకు తల్లిదండ్రులు స్వచ్ఛంధంగా రూ.1000 నగదును అందజేయడం మంచి పరిణామమన్నారు. ఈ నగదుతో పాఠశాలలో పారిశుద్యం మెరుగు పడు తుందని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు తల్లులు వెయ్యి రూపాయలను ఛైర్మన్ శంకర్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వరహ శ్రీనివాస్‌మూర్తి, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి



నర్సీపట్నం : ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని నర్సీపట్నం మండలం ధర్మసాగరం గ్రామస్థులు గురు వారం ఆర్డీవో కార్యాలయ ఇన్‌చార్జ్ పరిపాలనాధికారికి సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సుమారు 40 మంది వరకు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేశామన్నారు. ఈ విషయాన్ని గ్రామ వాలంటీర్లకు తెలియజేసినట్లు తెలిపారు. అయినప్పటికీ మా పేర్లు లిస్టులో రాలేదన్నారు. వాలంటీర్లు తప్పుడు సర్వే చేసి ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చినందుకు మా పేర్లు తొలగించబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామం నందు సుమారు 3.59 సెంట్లు ప్రభుత్వ భూమి, గ్రామకంఠం ఉందని, కావున ఆ భూమిని మాకు కేటాయించాలని కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన నియంత పాలనగా ఉన్నాది

### గంటా నూకరాజు



భీమునిపట్నం : స్థానిక టి డి పి భీమిలి మరియు తగరపు వలస డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు, తమ్మిన సూరిబాబు సమక్షంలో సమావేశం నిర్వహించారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన నియంత పాలనగా తయారైందని గంటా నూకరాజు విమర్శించారు. ఈ ఎనిమిది నెలల కాలంలో ఒక్క అభివ ృద్ధి పని కూడా చేయకుండా ప్రాంతాలమధ్య చిచ్చు పెట్టే విధంగా మూడు రాజధానులను తెరమీదకు తీసుకొని వచ్చారని., నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయకుండా పేద, మధ్యతరగతి వారి నడ్డి విరిచారని, అంతే కాకుండా ప్రస్తుతం పెట్రోల్, డీజల్ ధరలు లీటరుకు రెండు రూపాయలు పెంచారని, ఎటువంటి అభివ ృద్ధి జరగకపోయినప్పటికి పన్నుల బాదుడు మాత్రం తప్పకుండా అమలు చేస్తున్నారని ఇలాంటి ప్రభుత్వాన్ని దేశంలో ఎక్కడా చూడలేదని ప్రస్తుతం రేషన్ కార్డులు తొలగింపు, పింఛన్లు తొలగింపు చేయడానికి వై.సి.పి. ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని చెప్పారు. కార్యాలయాల్లో లబ్దిదారుల పేరిటా తప్పుడు నివేదికలు స ృష్టించి తొలగించుటకు ప్రయత్నం జరుగు తుందని ఇలాంటి పరిణామం సరికాదని, విశాఖపట్నం రాజధానిగా అనుకూలంగా లేదని జి.ఎన్.రావు కమిటీ నివేదిక చెప్పినప్పటికీ అసలైన రిపోర్ట్ లను దాచిపెట్టి తప్పుడు నివేదికలు ద్వారా విశాఖపట్నంని ఎగ్జికూటివ్ రాజధానిగా ప్రకటించారని, అమ్మఒడి పథకం కోసం బి.సి., ఎస్.సి., ఎస్.టి. కాపు కార్పొరేషన్‌ల యొక్క నిధులను దారి మళ్లించి ఆయా వర్గాలను మోసం చేసారని నిధులను స ృష్టించకుండా ఎటువంటి అభివృద్ధి చేయకుండా కాలక్షేపం చేస్తున్న ప్రభుత్వం వై.సి.పి. ప్రభుత్వమని అన్నారు. తగరపు వలస డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అనాగరిక పాలన సాగుతోందని కొత్త పింఛన్లు ఇవ్వడం కోసం అర్హులైన లబ్ధిదారుల పేర్లను, పాత పింఛన్లు తొలగిస్తున్నారని ఇలా జరిగినట్లయితే తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదని చెప్పారు. తగరపువలస ఎస్.సి. సెల్.అధ్యక్షులు రవ్వ వెంకటరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రజలు అశాంతిగా బ్రతుకు చున్నారని, కార్మికులకు బ్రతుకులు లేకుండా చేసిన ప్రభుత్వం ఒక్క వై.సి.పి.ప్రభుత్వం అని చెప్పారు. పార్టీ సీనియర్ నాయకులు చురకల రమణ మాట్లాడుతూ వై.సి.పి.ప్రభుత్వ పనితీరుని పక్కన పెట్టి రాబోయే మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో మన సత్తా ఏంటో రుజువు చేసుకోవాలని, ప్రతీ ఒక్కరు కష్టపడి పనిచేసి డివిజన్ కార్పొరేటర్ ని గెలుపించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు కాసరపు. నాగరాజు, మారోజు సంజీవ కుమార్,కాసరపు ఎల్లాజి, పైడిపల్లి ఎల్లయ్యమ్మ దాసరి వెంకటేష్, రాజాగిరి రమణ, మురళి, దాసరి వేణు గోపాల్, మట్టా కొండ, రవి, పిట్టా వెంకటరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్‌సిటీ పనులను వేగవంతం చేయాలి

### జిల్లాకలెక్టర్ అధ్యక్షతన జివిఎస్‌సిసిఎల్ 19వ బోర్డు సమావేశము



విశాఖపట్నం: గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్(జివిఎస్‌సిసిఎల్) 19వ బోర్డు సమావేశము జిల్లా కలెక్టర్ / ఛైర్మన్ వి.వినయచంద్ అధ్యక్షతన జివియంసి కమిషనర్ మరియు జివిఎస్‌సిసిఎల్ ముఖ్య కార్య నిర్వ హణాధికారిణి డా.జి.సృజన ఆధ్వర్యంలో జివి యంసి కార్యాలయములో నిర్వహించారు. ఈ సందర్భంగా బోర్డుకు సంబంధించిన వివిధ అంశములను చర్చించారు. జివియంసి ఇంజనీ రింగ్ ఆధికారులను స్మార్ట్‌సిటీ పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్/ఛైర్మన్ ఆదేశించారు. కమిషనర్ డా.జి.సృజన మాట్లాడుతూ ఇప్పటివరకు పూర్తయిన ప్రాజెక్టుల వివరాలను తెలియజేయడంతోబాటు, ఇతర అంశములు గూర్చి జిల్లా కలెక్టరు వార్కి వివరిం చెను. ఈ కార్యక్రమములో జివియంసి ఉన్నతాధికారులు ప్రధాన ఇంజనీరు వెంకటేశ్వరరావు, ఛీఫ్ సిటీప్లానర్ విద్యుల్లత, పర్యవేక్షక ఇంజనీర్ (ప్రాజెక్టులు) వినయకుమార్, ఆంధ్రా యూనివర్సిటీ ఫ్రొపిసెర్ పి.వేణ ఇండిపెండెంట్ డైరక్టరు, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు మేనేజరు జి.ఆనందరావు, వి.అప్పలనాయుడు సి.ఎఫ్.ఓ, కంపెనీ సెక్రటరీ సెబాంక్ సహా తదితరులు పాల్గోన్నారు.

## పంచాంగం

మాసం : మాఘ ; తిథి: షష్టి ప.12.44; రేవతి ప.3.36; వర్జ్యము లేదు | శుక్రవారం 31-01-2020

a **మేషం** : సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది.

b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహ మార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

c **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం.

d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది.

e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి.

g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతరత్రా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి.

i **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు.

## లౌకిక భారతాన్ని కాపాడండి - గాడ్సే వారసులను తరిమికొట్టండి

### గాంధీజీ కలలు నిజం చేయడమే ఆయనకు నిజమైన నివాళి



పెద్దాపురం : లౌకిక భారతాన్ని కాపాడుకోవడం, గాంధీ ని చంపిన గాడ్సే వారసులను తరిమికొట్టడమే నేను మన ముందు ఉన్న ప్రధాన కర్తవ్యమని వక్తలు అన్నారు. మహాత్మా గాంధీ 72 వ వర్ధంతి లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో మ్మెయిన్ రోడ్ ఐసిఐసిఐ బ్యాంక్ సెంటర్ లో జరిగింది. ఈ సందర్భంగా వేదిక కన్వీనర్ ముక్తార్ ఆలీ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముందుగా సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ కమిటీ సభ్యులు జోశ్యుల క ృష్ణ బాబు, రిటైర్డ్ లెక్చరర్ ముస్తఫాలు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి మహాత్మునికి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా క ృష్ణబాబు మాట్లాడుతూ మహాత్ముడు చాలా వివక్షతలను ఎదుర్కొన్నాడని, అలాంటి వివక్ష ఎవరూ ఎదుర్కోకూడదని పోరాడారని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సత్యం, అహింసా మార్గాల్లో తీసుకురావాలని ప్రయత్నం చేసారని అన్నారు. సహాయ నిరాకరణ, నిరాహార దీక్షలు, సత్యాగ్రహాలు ఆయనకే చెల్లిందని అన్నారు. అందరూ కలిసి ఉండాలని కోరుకున్న ఆయనను మతోన్మాది గాడ్సే హత్య చేసారని అన్నారు. రిటైర్డ్ లెక్చరర్ ముస్తఫా మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న స్వరాజ్యం అంటూ నేటికి పాటలు పాడుకుంటునే ఉన్నామని అన్నారు. నేడు అసత్యాలను, హింసలను ప్రోత్సహించే బాపతు ఎక్కువైందని అన్నారు. దీనిని ప్రతిఘటించాలని కోరారు. ఎన్.ఆర్.సి, సిఎఎ, ఎన్.పి.ఆర్ లను ప్రతిఘటించాల్సిన భాద్యత అందరిపై ఉందని అన్నారు. మత ప్రాతిపధికన ప్రజలను విడగొట్టాలనుకునే ఎవరైనా సరే ప్రజల ముందు దోషులుగా నిలబడాల్సిందే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.క్రాంతి కుమార్, నీలపాల సూరిబాబు, ఎస్.శ్రీనివాస్, సిహెచ్. సత్యనారాయణ, గడపా వీరబాబు, జాజిమ్మొగ్గల శ్రీను, కె.అరుణ, అప్పన్న, ఎస్.కె.నాగూర్, బళ్ళమూడి సూర్యనారణ, ఆర్. వీర్రాజు, జైన్ లబుద్దీన్, బాబ్జి, రిజ్వాన్, ఎమ్.ఎల్.ఆలీ బ్రదర్స్, రాజమండ్రపు రామారావు, ఎస్.కె.రఫీ, జియా ఉద్దీన్, ఎన్.నరసింహామూర్తి, ఆర్. సుబ్బలక్ష్మీ, దారపురెడ్డి క ృష్ణ, డి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. 70 ఏళ్ళ వయస్సున్న వెంకటరమణమ్మ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. కార్యక్రమాన్ని మానవహారం నిర్వహించి ముగింపు చేసారు. పరిరక్షణ వేదిక కో కన్వీనర్ సరెళ్ళ ప్రవీణ్ ముగింపు చేసారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం,కాకినాడ ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు,చిన్నిక ృష్ణ,హౌసింగ్ పిడి వీరేశ్వర ప్రసాద్,డ్వామా పిడి శ్యామల,డీఎస్పీ ఏ.శ్రీనివాసరావు,పెద్దాపురం తహశీల్దార్ కె.పద్మావతి,మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్,హౌసింగ్ ఈఈ సుధాకర్ పట్నాయక్,డిఎల్పీఓ నరసింహరావు, లబ్ధిదారులు, తదితరులు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి

యానాం : యానాం నియోజకవర్గంలో సమాచార శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించి నివాళు లర్పించారు.

స్థానిక గాంధీ పార్క్, పెర్రి రోడ్డు, బొటానికల్ గార్డెన్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాలకు ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మీనా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అదేవిధంగా మున్సి పల్ కమిషనర్ గౌరీ సరోజ, ఎస్పీ భక్త వత్సలం, ప్రాంతీయ విద్యా శాఖ అధికారి కాలే సాయి నాధ్ ,లంకే వెంకటేశ్వరరావు ,మెడిశెట్టి రాము , గిడ్ల చందర్ రావు, సుబ్బారావు, నాగేశ్వర రావు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## మహాత్మగాంధీ సేవలు మరువలేం



నర్సీపట్నం : మహాత్మగాంధీ సేవలను మరువలేమని నర్సీపట్నం తహశీల్దార్ ఎం.వి. శ్రీనివాస్ అన్నారు. గురువారం మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా కార్యాలయానికి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం గాంధీ అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఆయన చేసిన కృషితో మనం ప్రశాంతంగా జీవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

**CHANGE OF NAME**

I, KOSETTI APPA RAO (Old Name) S/O KOSETTI PYDAYYA Residing at FNO: E-BLOCK 1503, ASHWITHA MAHINDRA GC COMMUNITY, KUKATPALLY 13 PHASE, CYBERABAD-2, TELANGANA changing my name from KOSETTI APPA RAO (OLD Name) to KOSETTI APPA RAO NAIDU (New Name) S/O KOSETTI PYDAYYA henceforth I am being called as KOSETTI APPA RAO NAIDU(New Name) for all purposes.

## నేడు అడవిరాజుల పండుగ

గొలుగొండ : మండలంలోని చీడిగుమ్మల, పాకలపాడు, కొత్తూరు, గుండుపాల, పోలవరం, ఎర్రవరం, జోగుంపేట, యరకంపేట, కొత్తఎల్లవరం, పప్పుశెట్టిపాలెం తదితర గ్రామాల్లో ఈ నెల 31న అడవి రాజులబాబు పండుగ జరపనున్నారు. ఇందుకు సంబంధించి ఆయా గ్రామాల్లో విస్తృత ఏర్పాట్లు ప్రారంభించారు.

**IN THE HONOURABLE COURT OF THE DISTRICT FAMILY COURT CUM V ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM**

**F.C.O.P. 1707/2018**

**Between:**
**Nattala Vasu** ...Petitioner
**And**
**Nattala Mayuri W/o Nattala Vasu, Hindu, Aged 29 years, Visalam Village Davarapalli, Near Chodavaram Visakhapatnam.534313** ...Respondent

**NOTICE**

Please take notice that the above named Petitioner/Plaintiff has instituted the above case against you and the same stands posted to **27-02-2020,** for your appearance, on that day you are personally or through Advocate shall attend before the Honorable court of the In the Honourable court of the principal senior civil judge AT VISAKHAPATNAM at **10.30 A.M.** Senior civil Judge court Failing which the matter will be heard and determined in your absence Defedant summons as per LAW.

**Address for service:**
**Smt. Konathala Jaya,**
**Sri. Konathala Premananda Rao,**
**Sri. Anil Babu K.R.**
**Advocates**
**Visakhapatnam.**

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**I.A. 1205/2019 in O.S. 1054/2013**

**Between:**
**1. Molleti Jyothi** ...Petitioners/Plaintiffs
**And**
**1.Y.Yernajirao, Alise Babu and others** ...Respondents

**1) Molleti Parvathi, W/o. late Pandurangarao, Hindu, aged 60 years, Door No.11-22-9/1/1/ Ramakrishna nagar, Gopalapatnam, Visakhapatnam.-27.**
**2) Molleti Swathi D/o. late Pandurangarao, Hindu, aged 40 years, Door No. 11-22-9/1/1/ Ramakrish nanagar, Gopalapatnam, Visakhapatnam.-27.**
**3) Molleti Rajeswari D/o. late Pandurangarao, Hindu, aged 37 years, Door No.11-22-9/1/1/ Ramakrishna nagar, Gopalapatnam, Visakhapatnam.-27.**
**4) Molleti Praveen, S/o. late Pandurangarao, Hindu, aged 60 years, Door No.11-22-9/1/1/ Ramakrishna nagar, Gopalapatnam, Visakhapatnam.-27.**

**NOTICE**

Please take notice that the above named Petitioner/Plaintiff has instituted the above case against you and the same stands posted to **12-02-2020,** for your appearance, on that day you are personally or through Advocate shall attend before the Honorable court of the In the Honourable court of the principal senior civil judge AT VISAKHAPATNAM at **10.30 A.M.** Senior civil Judge court Failing which the matter will be heard and determined in your absence Defedant summons as per LAW.

**Address for service:**
**Smt.Konathala Jaya,**
**Sri. Konathala Premananda Rao,**
**Sri. Anil Babu K.R.,**
**Advocates**
**Visakhapatnam.**

**నోటీసు**
**మహారాజశ్రీ పెద్దాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S. 33/2019**

**Between:**
**జంగా వెంకటరెడ్డి** ...వాది
**మరియు**
**జంగా వీర రాఘవరెడ్డి అనే బుల్లిరెడ్డి వగైరా** ...ప్రతివాద్లు

**To,**
**1వ ప్రతివాది**
**జంగా వీరరాఘవరెడ్డి అనే బుల్లిరెడ్డి S/o.** సత్యం, 47 సం॥రాలు **Opp.** డోరు నెంబరు 15-14 **C/o.** పులగం పుల్లారెడ్డి, ఎర్రగొల్లవీధి, బిక్కవోలు-533343. తూ॥గో॥ జిల్లా

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిననూ 1వ ప్రతివాది అయిన మీరు సమన్లు అందుకొనక పోవుటచే శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీరు **ది 03-02-2020వ తేదీన ఉదయం 10.30 గంటలకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరుకావలెను. లేనిచో మీ పరోక్షమును శ్రీ కోర్టు వారు తీర్పు చెప్పగలరని యిందుమూలముగా తెలియ చేయడమైనది.

పెద్దాపురం
29-01-2020

సారా రామచంద్రరావు
సారా మురళీ శ్రీనివాస్
న్యాయవాదులు
సారా వారి వీధి
పెద్దాపురం.
సెల్ నెం: 8555003100

## ఎస్.వి.ఎల్.ఎన్.ఎస్ డిగ్రీ కళాశాలలో బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ అనే అంశంపై పోటీ

భీమునిపట్నం : స్థానిక ఎస్. వి. ఎల్. ఎన్. ఎస్. డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం వారు స్వచ్ఛత పక్వాడా లో భాగంగా తొమ్మిదవ రోజు చెత్త నుండి ఉత్తమమైన బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ అనే అంశంపై పోటీ నిర్వహించారు. ఇందులో భాగంగా వాలంటీర్లు అందరూ వ్యర్థ పదార్ధాలను తీసుకొని వాటిని ఉపయోగించి కొన్ని వస్తువులు తయారు చేశారు అలాగే వ్యర్థ పదార్ధాలను ఎలా ఉపయోగించాలో అనే అంశంపై వాలంటీర్లు అందరూ వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. ఇలా చేయడం వలన బైట పడేయకుండా చెత్తను ఇంకా పెంచకుండా ఉండొచ్చని తెలియజేశారు.

అంతేకాకుండా నీటిని కూడా వ్యర్థం చేయకూడదనే అంశంపై అందులో చైతన్య కలిగించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి గ్లోరీ దయా కుమారి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి నాగ లక్ష్మమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## స్కూలు పరిశుభ్రతకు విరాళాలు



కోటవురట్ల : మండలంలో గల పములవాక జెడ్పీ స్కూల్ విద్యార్థులు తల్లిదండ్రులు అమ్మఒడి నుండి వచ్చిన డబ్బులు నుండి ప్రతీ తల్లి 1000 రూపాయలు ఇవ్వాలని మాజీ సర్పంచ్ కిల్లాడి శ్రీనివాసరావు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్ తల్లిదండ్రులకు చెప్పగా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి 1000 రూపాయలు ఇస్తున్నారు వచ్చిన డబ్బులు స్కూల్ పరిశుభ్రంగా ఉండుటకు ఇద్దరు పని వాళ్ళను పెట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,స్కూల్ సిబంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన



అనంతగిరి : రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం గురువారం మండల కేంద్రంలో మనోహరం చేశారు ఈ కార్యక్రమంలో అనంతగిరి మాజీ ఎంపీటీసీ సభ్యుడు దీసరి గంగరాజు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన సిఎఎ ఎన్ఆర్సి ఎన్పిఆర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు మత పరమైన చట్టం తీసుకొచ్చి ప్రజల మధ్య చిచ్చు పెట్టున్నారని ఆయన అన్నారు ఇప్పటికే దేశంలో అనేక రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఆందోళన ఉధ ృతం అవుతుందని తెలిపారు రాజ్యాంగం దాడిని అందరూ కండించవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజ సంఘాల నాయకులు సుబ్బారావు నాగులు, బుద్రయ్య, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## భరతజాతి గుండెలలో చిరస్మరణీయుడు గాంధీజీ



గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రధానోపాధ్యాయులు గేదెల సన్యాసిరావు

చోడవరం : మండలంలోని జుత్తాడ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో గాంధీజీ వర్ధంతి వేడుకలు గురువారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గేదెల సన్యాసిరావు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం మాట్లాడుతూ భరతజాతి గుండెలలో చిరస్మరణీయుడు గాంధీజీ అని, నేడు ప్రపంచ దేశాలు ఆయన మార్గాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. అనంతరం ఏఎన్ఎం వై.శ్రీదేవి, వి.లక్ష్మి ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నిర్మూళన ర్యాలీ నిర్వహించారు.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాల నందు ఘనంగా వసంత పంచమి వేడుకలు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా సరస్వతీ దేవి చిత్రపటానికి పూల మాలలు వేసి,సరస్వతీ దేవిని వివిధ రాకాల పుష్పాలతో పూజించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు రవి మాష్టారు విద్యార్థులకు వసంత పంచమి గురించి వివరిస్తూ సరస్వతీ దేవిని ఆరాదించే దినమే వసంత పంచమి అని,సరస్వతీ దేవీ నాలుగు చేతులతో అలరారు తుంటుందని, సరస్వతీ దేవి కుడి చేతిలో పుస్తకం,ఎడమ చేతిలో తామర పువ్వునీ,మిగిలిన రెండు చేతుల్తో వీణను వాగిస్తుందని,సరస్వతి అంటే జానమును కలిగించే కిరణము అని తెలిపారు.కావున ప్రతీ విద్యార్థి సరస్వతీ దేవిని పూజించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## 5న వేంకటేశ్వరస్వామి కల్యాణం

కోటవురట్ల : శ్రీపద్మావతి, అలివేలు మంగ సహిత శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. మండల కేంద్రంలోని సాయినగర్‌లోని స్వామి కల్యాణాన్ని ఫిబ్రవరి 5న వైభవంగా నిర్వహిస్తామన్నారు. శ్రీసాయి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉదయం 10 గంటల నుంచి ఈ వేడుక ఉంటుందన్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## 20వవార్డును యథాతదంగా కొనసాగించాలి



విశాఖపట్నం: జివియంసి పరిధిలో గల పాత 20వ వార్డు యథాతదంగా కొనసాగించాలని స్థానికులు, గ్రామపెద్దలు ఆందోళన చేశారు. మహారాణిపేట అంగడిదిబ్బ ప్రాంతంలో గల స్థానికులు కోరుతున్నారు. దీనిలో భాగంగా అంగడిదిబ్బలో దిబ్బవాసులు నిరసన ప్రదర్శనను నిర్వహించారు. 20వవార్డులో గల అంగడిదిబ్బ, కొల్లార్ మెన్షన్స్, రామలక్ష్మి కాలనీ, దండుబజార్ ఏరియా వయా కలెక్టర్ ఆఫీస్ పక్కసందు నుండి ఫైర్‌స్టేషన్ వైపు నుండి దండుబజార్‌లో గల ఎంవిడి స్కూల్ మీదుగా కెజిహెచ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నూతన 29వవార్డు కార్యాలయం నుండి 30వవార్డునకు తరలించారని, దీనికి తామంతా వ్యతిరేకిస్తున్నామని, 30వవార్డులోకి తరలించిన ప్రాంతాలను 29వవార్డులోనికి మార్చాలని జివియంసి కమిషనర్‌కు వినతిపత్రంను అందచేస్తున్నామన్నారు. సమస్యల పరిష్కారం కాకపోతే ఈ ప్రాంతంలో నివసిస్తున్న 6000మంది ఓటర్లతో భారీ నిరసన ర్యాలీని చేసి తమ వ్యతిరేకతను తెలియజేస్తామని అన్నారు. జివియంసి కమిషనర్‌కు జోన్3 కమిషనర్‌కు వినతిపత్రాలు అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బుద్దల అనూరాధ, వైఎస్సార్ 20వవార్డు అధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్, టీడీపీ 20వవార్డు ప్రెసిడెంట్ బొట్లా పరదేశీయాదవ్, పీతల సింహాచలం, ఆకుల రవి, వైఎస్సార్‌సీపీ సారిపల్లి అప్పలరాజు, అంగటి శ్రావణ్‌కుమార్, దుక్క వరప్రసాద్, దువ్వి గోపి, కాకి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గుడిలోవ విజ్ఞాన్ విహార్‌లో వసంత పంచమి వేడుకలు

భీమునిపట్నం : గుడిలోవ విజ్ఞాన్ విహార్ లో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం గురు దత్తాత్రేయ స్వామి దేవాలయంలో గణపతి, దత్తాత్రేయ, గాయత్రి, నవగ్రహ దేవతల కు అభిషేకాలు కుంకుమ పూజలు నిర్వహించారు. అదే విధంగా విద్యా విహార్ ఆవాస విద్యాలయం లో సరస్వతి పూజ హెూమం విద్యార్థుల చేత శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సరస్వతి విద్యా విహార్ లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల గౌరవ సంచాలకులు చూసి రామకృష్ణ విద్యాధికారిని డివిఎస్ సావిత్రి ఉప ప్రధానాచార్యులు ఉమా కాంత్ సరస్వతి విద్యా విహార్ ప్రధానాచార్యులు ఎన్ వి ఎల్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు సామూహిక అక్షరభ్యాసం



కంచరపాలెం : జివి యంసి 41 వ వార్డు పరిది ఆశివానిపాలెం వద్ద మహాత్మగాంధీ వర్ధంతి పురస్కరించుకొని గురు వారం ఉదయం ఆశి వాని పాలెం అభివృద్ధి సేవా సంఘం అధ్వర్యంలో స్థానిక అంగన్వాడీ కేంద్రం లో చిన్నారులకు సామూ హిక అక్షరబ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు ముద్రువాణి నానాజీ, హెడ్ మాస్టర్ రవివర్మ స్కూల్ కమిటీ సభ్యులు సూర్యనారాయణ సంకరెడ్డిగోవిందు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుష్టు వ్యాధి పక్షోత్సవాలు




అన్నవరం : తూ.గో.జిల్లా స్థానిక అన్నవరం పంచాయతీ పరిధిలో ఈ నెల 30వ తేదీ నుండి వచ్చే నెల 13వ తేదీ వరకు కుష్టు వ్యాధి నివారణ దినోత్సవాలలో భాగంగా గురువారం కుష్టు వ్యాధి పై అవగాహన ర్యాలీని రావికంపాడు వైద్యాధికారి డా.పి.రవికుమార్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డా.రవి కుమార్ మాట్లాడుతూ చర్మంపై స్పర్శలేని మచ్చతో కుష్టు వ్యాదిని గుర్తించ వచ్చును అని ఈ మచ్చ పాలిపోయి రాగి రంగులో ఉండి అక్కడ చెమట పట్టదు అని,అక్కడ వెంట్రుకలు రాలి పోతాయని ఈ మచ్చలు శరీర భాగంలో ఎక్కడైనా రావచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రామ్ శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ శెట్టిబత్తుల.కుమార్ రాజా, కొండపల్లి.అప్పారావు, ధారా. వెంకట రమణ, ఆరోగ్య కార్యకర్తలు,అంగనవాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



మహాత్మాగాంధీ 72వ వర్ధంతి సందర్భంగా గురువారం మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 27వవార్డు అధ్యక్షులు బాపు ఆనంద్, రాంబాబు, భవాని ధనలక్ష్మి, సతీష్ శ్రీనివాస్ ఎస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గీతాభవన్‌లో అత్యంత వైభవంగా కోటి కుంకుమార్చన ప్రారంభం


జ్యోతిని వెలిగించి కోటి కుంకుమార్చన ప్రారంభిస్తున్న ద్రోణంరాజు శ్రీనివాస్ తదితరులు

విశాఖపట్నం : వన్‌టౌన్ రాజప్ప నాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ వారి ఆధ్వర్యంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహా స్వామి వారి మంగళాశాసనములతో వైదిక సాంప్రదాయ రీతిలో శ్రీ గీతాభవన్‌లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ లలితా పరాభట్టారికా అమ్మవారి సన్నిధిలో సామూహికంగా కోటి కుంకుమార్చన పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మశ్రీ వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి, బ్రహ్మశ్రీ ఎం.వేంకటేశ్వర ఘనాపాటి, బ్రహ్మశ్రీ అక్కాజ్యోషుల రమేష్ శర్మగార్ల సారథ్యంలో వైదిక ఆగమ సాంప్రదాయంలో గోపూజ, గణపతి పూజ, పుణ్యాహావచన పరిషత్ ప్రాయాశ్చిత్తం, చండీ హోమం, కోటి కుంకుమార్చన అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని వీఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.

అనంతరం ఆయన విచ్చేసిన మహిళలను, భక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ విశాఖలో ప్రఖ్యాతి గాంచిన భగవద్గీత మందిరంగా బాసిల్లుతున్న శ్రీ గీతా భవనంలో కోటి కుంకుమార్చన నిర్వహించడం గొప్ప విశేషమన్నారు. లోకకళ్యాణార్థం నిర్వహిస్తున్న కోటి కుంకుమార్చనలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ జీవితాలను పునీతం చేసుకోవాలన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక చైతన్యం లభిస్తుందని తెలిపారు. కోటి కుంకుమార్చన నిర్వహిస్తున్న శ్రీ గీతాభవన్ కమిటీ సభ్యులను ప్రశంసించారు. 30వ తేదీన ప్రారంభమైన కోటి కుంకుమార్చన 9వ తేదీతో ముగుస్తుంది. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షులు వై.కృష్ణమూర్తి, అధ్యక్షులు సిహెచ్.విశ్వేశ్వరరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, శ్రీ షిరిడి సాయి సంస్థాన్ ప్రతినిధి అబ్బులు, ఉపాధ్యక్షులు పి.జగన్‌మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎం.వనజాదేవి, కోశాధికారి జి.వి.ఆర్. ప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదం, అన్న ప్రసాదం వితరణ చేయడమైనది.

## అభివృద్ధి పనులకు మంత్రి అవంతీ శంకుస్థాపన



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం బి తాళ్ళ వలస, క్రిష్ణపురం, పద్మనాభం గ్రామాలలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు రూ.5 కోట్ల రూపాయలతో అభివ ృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం, ఉత్తరాంధ్ర అభివ ృద్ధి కోసం విశాఖపట్నం రాజధానిగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతగా పద్మనాభం సెంటర్ నుండి ఎద్దుల బండి మీద ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మంత్రి అవంతి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతీ పేద వాడు చదువుకోవాలని గొప్ప ఆలోచనతో నవరత్నాలు పథకం లో ఉన్న ముఖ్యమైన అమ్మ ఒడి పథకం రాష్ట్రంలో ఏటా రూ. 6 వేల 500 కోట్లు తల్లుల అకౌంట్ లోకి నేరుగా వెళ్లే విధంగా ,అవినీతికి ఆస్కారం లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి దే అని చెప్పారు. నియోజక వర్గంలో అమ్మ ఒడి పథకానికి 30 కోట్లు నిధులు మంజూరు చేశారని చెప్పారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం దశలవారీగా నిషేధించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం శ్రీ విజ్ఞాన్‌లో శ్రీ పంచమి వేడుకలు

- తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన - 173 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం


-హోమ పూజ నిర్వహిస్తున్న పాఠశాల డైరెక్టర్ ఎం.ఎం.కె.రాజు


- సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు, తల్లిదండ్రులు

చోడవరం : పట్టణంలోని శ్రీ విజ్ఞాన్ స్కూల్ల్ శ్రీ పంచమి, సరస్వతీదేవి పుట్టిన రోజు సందర్భంగా గురువారం నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి చిన్నారుల తల్లి దండ్రుల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 173 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ ఎం.ఎం.కె.రాజు, ప్రిన్సిపాల్ ఎం.జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో వేద పండితులు రామం, దవళ శ్రీను,ప్రసాద్‌ల ఆధ్వర్యంలో లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. అనంతరం వేద మంత్రోఛ్చారణల నడుమ చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి ఆశీర్వచనాలు అందచేశారు. విద్యార్ధులు, తల్లిదండ్రులకు ప్రసాద వితరణ చేసి అల్పాహారం ఏర్పాటు చేశారు. గత 9 ఏళ్ళుగా పాఠశాలలో శ్రీ పంచమి వేడుకలు నిర్వహించి అక్షరాభ్యాసం చేయించడం ఆనవాయతీగా వస్తుందని పాఠశాల డైరెక్టర్ ఎం.ఎం.కె.రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, వివిధ ప్రముఖులతో పాటు పరిసర గ్రామాల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్రం కోసం పోరాడిన యోధుడు గాంధీజీ


గాంధీ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

నాతవరం : నాతవరంలో మహాత్మ గాంధీ 72వ వర్ధంతిని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, మిడ్డేమిల్, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో నాతవరంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాద్యక్షులు డొక్కా అజయ్‌బాబు మాట్లాడుతూ 1948 ఇదే రోజున ఆర్ఎస్ఎస్ నాయుడు గాడిసే తుపాకితో కాల్చి చంపారన్నారు. నేడు గాడిసే వారసు లైన మోడి, అమీత్‌షాలు ప్రజలను మత ప్రాతిపదికన విడదీసి ఎన్‌పిఆర్, ఎన్ఆర్‌సి, సిఎఎ వంటి దుర్మా ర్గమపై పౌరసత్వ చట్టాలను తీసుకువచ్చి ప్రజలను చీల్చడానికి సిద్ధమౌతుందన్నారు. ఇది కార్మికల ఐక్యతకు ప్రమాదం కావున దీనిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయ కులు గజలక్ష్మీ, సత్యవతి, వరలక్ష్మి, మిడ్డేమిల్ పథకం కార్మిక సంఘం నాయకులు వై. సత్యకళ తదితర్లు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ మతసామరస్యానికి ప్రతీక

**వామపక్షాలు ర్యాలీ**

భీమునిపట్నం: తగరపు వలస రాజవీధి లో గాంధీ విగ్రహం వద్ద వామపక్షాలు మౌన ప్రద్శన, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం మాట్లాడుతూ మహాత్మా గాంధీ మత సామరస్యానికి కోరుకున్నారని స్వాతంత్ర పోరాట సమయంలో దేశంలో అన్ని మతాల భాషల, ప్రాంతాల , సంస్కృతుల, ప్రజలు అందరూ పాల్గొనే విధంగా అహింస శాంతి యుత ఉద్యమాలను నడిపించారని ప్రశంసించారు. అత్య ధిక మంది ముస్లింలు భారతదేశంలోనే ఉంటామని పాకిస్తాన్ కి వెళ్ళమని ఇక్కడే ఉండిపోయారు అని భారత రాజ్యాంగానికి లోబడి బ్రతుకుతున్న వారు ఇప్పుడు పౌరసత్వ సర్వే పేరుతో దేశం నుండి వెళ్లగొట్టాలని ఒక కుట్రతో ఎం ఆర్ సి, ఎం పి ఆర్, సి ఎ ఎ లను తీసుకు వచ్చారన్నారు. రానున్న కాలంలో మనం కూడా ఈ దేశ పౌరులు మేనని నిరూపించుకోవలసి ఉందని నిరూపించుకోలేను పౌరులు డిటెన్షన్ అంటే ఆర్మీ జైలుకు పంపి చంపేస్తారు. ఇటువంటి దుర్మార్గమైన ప్రభుత్వానికి దేశ ప్రజలు బుద్ధి చెప్పి దేశ సమైక్యతను మత సామరస్యాన్ని కాపాడాలని కోరారు. సిపిఐ నాయకులు డి.కృష్ణ మాట్లాడుతూ గాడ్సే బిజెపి వారసుడని ఆర్ ఎస్ ఎస్ సంఘ పరివార్ నాయ కుడు హిందూ మతోన్మాది అందువల్లనే గాంధీని తుపాకీతో కాల్చాడని అన్నారు. ఈ గాడ్సేని బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులు దేశభక్తులు అంటున్నారని బిజెపి ఆర్ ఎస్ ఎస్ ఈనాడు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనలేదని బ్రిటిష్ వారికి ఊడిగం చేశారన్నారు దేశం ప్రజాస్వామ్యం లౌకిక విధానం ఫెడరల్ స్ఫూర్తి మతసామరస్యాన్ని దేశ సమైక్యతను కాపాడుకోవాల్సిన అవసరం దేశ ప్రజలపై ఉందని సిపిఎం మండల కార్యదర్శి రవ్వ నర్సింగ్ రావు అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ అప్పలనాయుడు నీలావతి రాము కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు భాగం లక్ష్మి జ్యూట్ సిఐటియు నాయకులు ఈ నరసింహారావు ఆర్ నర్సింగ్ రావు సిపిఐ నాయకులు సిహెచ్ నరసింహులు, సిహెచ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితునికి నెట్టిమి ఆర్థికసాయం



కంచరపాలెం : జివియంసి 40వ వార్డు పరిధి మర్రిపాలెం మహారాణి వీధి వద్ద నివాసముంటున్న కదిలి నాగేంద్ర వర్ధన్ (10) అనే బాలుడు గత కొంత కాలంగా బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. విషయం తెలుసు కున్న వైసీపీ నాయకుడు 40వ వార్డు నాయకుడు నెట్టిమి ఉదయ భాస్కర్, అనిల్ బాబు బాధితున్ని పరామర్శించి పది వేల రూపాయల ఆర్థిక సహాయంగా నగదును బాధుని కుటుంబీ కులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.రామ లక్ష్మి, సుజాత, హనుమంతు, పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు.

## గాంధీజీ జీవితం ఒక సందేశం అంశంపై 12 గంటల నిరవధిక ప్రసంగం

- గాంధీ వర్ధంతి రోజున, ఎన్.బి.దేవ వర్మ వినూత్న కార్యక్రమం
- చిన్నారులు, యువత నుంచి విశేష స్పందన, ఆకట్టుకున్న ప్రసంగం



గాంధీజీ జీవితంపై నిరవధిక ప్రసంగం చేస్తున్న ఎన్.బి.దేవవర్మ

చోడవరం : పట్టణంలోని ఉషోదయ విద్యా సంస్థల ప్రాంగణంలో గాంధీజీ జీవితం ఒక సందేశం అనే అంశంపై గురువారం నిర్వహించిన 12 గంటల నిరవధిక ప్రసంగం కార్య క్రమానికి విశేష స్పందన లభించింది.జాతిపిత మహాత్మా గాంధీజీ 72వ వర్ధంతి సందర్భంగా మాడుగుల కళాశాలలో మ్యాథ్స్ అధ్యాపకులుగా పనిచేస్తున్న ఎన్.బి.దేవ వర్మ నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా చోడవరం కోర్టు న్యాయమూర్తి కృష్ణ ప్రసాద్, ఆడమ్స్ స్కూల్ వెంకటరావు పాల్గొని ప్రారంభించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్విరామంగా జరిగిన ప్రసంగంలో గాంధీజీ జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలు,కుటుంబ నేపద్యం, విద్యాభ్యాసం, విదేశాలలో అతనికి ఎదురైన సంఘటనలు, భారత స్వాతంత్ర్యోధ్యమానికి గాంధీజీ అనుసరించి మార్గాలు, తదితర అంశాలపై దేవ వర్మ చేసిన ప్రసంగం విద్యార్ధులను, యువతను ఆకట్టుకుంది. అధిక సంఖ్యలో ప్రముఖులు, యువత, వివిధ పాఠశాలల విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## యానం అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు : మంత్రి మల్లాడి



యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజక వర్గంలోని పలు అభివ ృద్ధి పనులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖల సంబంధించిన నిధులు మంజూరు చేసినట్లు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క ృష్ణారావు తెలిపారు ఈ మేరకు స్థానిక విలేకరులతో ఆయన ఫోన్లో మాట్లాడారు. స్థానిక సావిత్రి నగర్, గిరియాం పేట, మెట్టుకూరు గ్రామాలలో క్రీడాకారులకు అనుకూలంగా ఉండే విధంగా గ్రౌండ్ లు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరైనట్లు తెలిపారు ఈ మేరకు క్రీడా శాఖ మంత్రి , సంబంధిత అధికారులతో సమావేశమై నిధులు కేటాయించే విధంగా మాట్లాడటం జరిగింది అన్నారు. సావిత్రి నగర్ గ్రౌండ్ అభివృద్ధికి 4.2 కోట్లు, గిరియాం పేట గ్రౌండ్ అభివ ృద్ధికి 3.96 కోట్లు మెట్టకూరు గ్రౌండ్‌కి 65 లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు అదేవిధంగా స్విమ్మింగ్ పూల్ కి సంబంధించి నిధులు కేటాయింపు తదితర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు అదేవిధంగా ప్రతి ఏడాది వర్షాకాలంలో సంభవించే వరదలు కారణంగా లంక భూమి రైతులు, సొసైటీ రైతులకు సంబంధించి వందలాది ఎకరాల భూమి గోదావరి నదిలో కొట్టుకుపోవటం జరుగుతుందని అదేవిధంగా యానం నియోజకవర్గంలోని తీవ్ర నష్టం వాటిల్లుతుందని దీనికి సంబంధించి కేంద్ర ఫ్లడ్ మేనేజ్మెంట్ నిధులతో వరద పరిరక్షణ వాల్ నిర్మాణానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 139.96 కోట్లు నిధులకు సంబంధించి కిరణ్ బేడి ఆటంకం కలగజేయటంతో ఈ పనులు కేంద్ర ప్రభుత్వం చేపట్టే విధంగా పాండిచ్చేరి క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం మేరకు కేంద్ర ప్రభుత్వం ఈ పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరడం జరిగిందన్నారు. ఫిబ్రవరి మార్చి నెలల్లో ఈ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు చమురు సంస్థలు సముద్ర గర్భంలో చేపట్టిన పనులకు సంబంధించి ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు చెల్లించవలసిన పరిహారం ఏడున్నర నెలలకు సంబంధించిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని పెట్రోలియం శాఖ మంత్రి అమర్నాథ్ తదితరులతో చర్చించడం జరిగిందన్నారు త్వరలో ఈ పరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## గీతం-జింసర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం

ఎస్.రాయవర : పాయకరావుపేట నియోజకవర్గం, ఎస్.రాయవరం మండలం ధర్మవరం-అగ్రహారం గ్రామంలో అందరికీ మంచి వైద్యం అందించాలనే ఉద్దేశంతో యూత్ నాయకులు అచ్యుత్ ఆధ్వర్యంలో విశాఖపట్నం గీతం- జింసర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. దాదాపు 1000 మందికి చర్మ,కంటి,ఆర్థోపెడిక్,జెనరల్ మెడిసిన్,గ్యాస్ట్రిక్ మొదలైన వ్యాధులకు ఈ ఉచిత వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించారు.ఇక్కడ రోగులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. బ్లడ్ షుగర్, రక్తపోటు పరీక్షలు కూడా ఉచితంగా చేసి రోగులకు కావాల్సిన మందులు, వైద్యసేవలు అందించారు.ఈ సందర్భంగా అచ్యుత్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా డాక్టర్ బంగారయ్య గారి ప్రోత్సాహంతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు సేవ చేసే అద ృష్టం కలిగిందని,అలాగే నా రాజకీయ గురువర్యులు మాజీ మంత్రివర్యులు కొణతాల రామక ృష్ణ గారి ఆదేశాల మేరకు మా గ్రామంలో ఈ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్ల తెలిపారు.వైద్యం ఖరీదైన సమయంలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు అత్యాధునిక వైద్య సేవలందించేందుకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో పుర అభివ ృద్ధికి తోడ్పాటునందించాలన్నారు.వైద్య సేవలు పొందిన స్థానికులు మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని నమ్మి నిత్యం ప్రజల మధ్యనే ఉంటు వారి కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ నాయకుడిగా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ఇలాంటి ఎన్నో సేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల చేత ప్రజా నాయకుడు అని అనిపించుకున్న మన అచ్యుత్ కి అభినందనలు తెలిపారు.

## అమలాపురంలో ఇస్కాన్ అవుట్‌పోస్ట్ సెంటర్ ప్రారంభం




అమలాపురం : అమలాపురం మాచిరాజు వీధి వాసవీ కాలనీలో 1వ తేది శనివారం ఇస్కాన్ రాజమహేంద్రవరం శాఖ ఆధ్వర్యంలో అవుట్‌పోస్ట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్టు ఇస్కాన్ రాజమహేంద్రవరం మందిర నిర్వాహక కమిటీ సభ్యుడు, అమలాపురం ఇన్‌చార్జ్ శివానందనిమయిదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇస్కాన్ సంస్థాపకాచార్యులు శ్రీల భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులవారు సరమళైన, సహజనమైన పద్ధతిలో మనుగడ సాధించేందుకు ఇస్కాన్‌లో 1966లో స్థాపించారు. ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం(ఇస్కాన్)కు 975 ప్రచార కేంద్రాలు ఉన్నాయి. అమలాపురంలో ఈ ప్రచార కేంద్రం ద్వారా సనాతన కార్యక్రమాలు, మంగళహారతి, జప మెడిటేషన్ క్లాస్, నగర సంకీర్తన, ఉదయం, సాయంత్రం సమయాల్లో శ్రీమద్భాగవతం, భగవద్గీత క్లాసులు, ప్రతి గృహం నందు సత్సంగ కార్యక్రమాలు, పిల్లలకు భగవద్గతీ శ్లోకాలు నేర్పడం, యూత్ ప్రోగ్రాంలు, పుస్తక వితరణ, మహాప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు జరుగుతాయి. వీటితో పాటు ప్రతి శుక్ర, శనివారాల్లో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని వారు ఆ ప్రకటనలో తెలిపారు. వివరాలకు నిర్వాహక కమిటీ మొబైల్ నంబరు 99633 79250, 92950 10003లలో సంప్రదించాలని కోరారు.

## హిందూ విశ్వాసాలను కించపరిచేలా ప్రభుత్వ తీరు



అమలాపురం : హిందువులు నమ్మకాలు, విశ్వాసాలను కించపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందంటూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కెవి.మాధవరావు ద్వారా రాష్ట్రపతి కి ఫిర్యాదు చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవులు, ముస్లింలను సంతృప్తి పరుస్తూ ఓటు బ్యాంకు కోసం తప్పుడు విధానాలు అవలంభిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తూ చర్చిలు, మసీదులు నిర్మాణాలు చేపడుతున్నారని వినతిపత్రంలో ఆరోపించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్‌నాయకులు ఆర్.పాపయ్యశాస్త్రి, డాక్టర్ అయ్యగారి వెంకటేశ్వరరావు, వేదనభట్ల కళాపూర్ణారావు, సలాది వెంకటసాయిరామ్, గొవ్వాల తిరుపతిరావు, పెయ్యల వీరభద్రరావు తదితరులు ఉన్నారు.

## 1వ తేదీ నుండి పెన్షన్దారుల ఇళ్ల వద్దకే పెన్షన్ల పంపిణీ



కాట్రేనికోన : కాట్రేనికోన మండలంలో ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి మొబైల్ యాప్ ద్వారా గ్రామ వాలంటీర ద్వారా లబ్ధిదారులకు ఇంటింటికి పింఛన్లు పంపే విధానంపై గురువారం నఎంపీడీవో అవగాహన కల్పించారు.గ్రామ సచివాలయంలో నవరత్నాల లబ్ధిదారుల జాబితాలను పారదర్శకంగా తయారు చేయాలని ఎంపీడీవో కె .సిహెచ్.అప్పారావు పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, డిజిటల్ అసిస్టెంట్ లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయాల ద్వారా అమలవుతున్న 541 సేవలకు సంబంధించి రికార్డుల నిర్వహణపైసమగ్ర అవగహన ఉండాలని,ప్రతి స్పందన పిటీషన్ కు రసీదు ఇవ్వాలని కోరారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యం పై చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి ముందుగా మహాత్మాగాంధీ గారి వర్ధంతి సందర్భంగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో విస్తరణాధికారి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ఉపాధిహామీ సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## విశాఖపట్నంను పరిపాలనా రాజధానిగా చేయాలని సంతకాలు సేకరణ



విశాఖపట్నం :విశాఖపట్నంను పరిపాలనా రాజధానిగా చేయాలని విశాఖ నగర పార్టీ కార్యాలయంలో సంతకాలు సేకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె కె రాజు తో పాటు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొని సంతకాలు చేశారు.

## దాతల సహాకారం వెలకట్టలేనిది




అచ్యుతాపురం : దాతల సహాకారం వెలకట్టలేనిదని స్థానిక ఇంటిగ్రేటెడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు పి ఎస్ టి పట్నాయిక్ అన్నారు .గురువారం వైసిపి నాయకులు బొడ్డేడ ప్రసాద్ జన్మదినం సందర్భంగా బొడ్డేడ మిత్ర మండలి స్థానిక ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు అందించి ,భోజనం ఏర్పాటుచేశారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా పరస మహోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ



గాజువాక : ఈ నెల 2వ తేదీన గాజువాక బి సి రోడ్డు వద్ద నిర్వహించనున్న గాజువాక ఉత్యవ్ (పరస) సందర్భంగా గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పిల్లా శంకరరావు అధ్యక్షతన గాజువాక బి సి రోడ్డు నాయుడు ఫంక్షన్ హాల్లో గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు ఉత్సవకమిటీ చైర్మన్ పల్లా శ్రీనివాసరావు , చింతలపూడి వెంకటరామయ్య,ఇంటక్ ప్రధానకార్యదర్శి , రాష్ట్ర వైకాపా నాయకులు మంత్రి రాజశేఖర్ లు పాల్గొని పరస పోస్టర్ ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ నిర్వహిస్తున్న గాజువాక ఉత్సవ్ (పరస )ను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 2 వ తేదిన ఎంతో ఘనంగా శ్రీ సీతారామ ఉమారామలింగేశ్వర పరసను నిర్వహిస్తున్న పరస కమిటిని అభినందించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరూ ఐకమత్యంగా ఉండి పరసను అంగరంగ వైభవంగా ప్రజలందరూ జరుపుకోవాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా పరసను ఘనంగా నిర్వహించాలని కమిటిని కోరారు. అలాగె కమిటి నిర్వహిస్తున్న స్టేజీలదగ్గిర గొడవలు జరగకుండా అలాగె ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకొవాలని సూచించారు . ఇంటక్ ప్రధానకార్యదర్శి , రాష్ట్ర వైకాపా నాయకులు మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ పరసను తిలకించేందుకు వచ్చే ప్రజలకు ఏటువంటి ఇబ్బంది కలగకుండా పరస కమిటి చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటి ప్రతినిధులు దొడ్డి రమణ , ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ మద్ది శంకర్ రెడ్డి , మాజీ కార్పరేటర్లు గంధం శ్రీను ,ఎండీ రఫి ,గునా శ్రీను , గోమాడ వాసు , వాసు ,పాలమరిశెట్టి వాసు , ఉరుకుటి అప్పారావు ,ధర్మాల శ్రీను ,షౌకత్ ఆలీ ,రెడ్డి జగన్నాధం , ఎలమంచిలి పైడిరాజు , పిట్టా ప్రకాశ్ రెడ్డి ,దేవుపల్లి సీతారామ్ ,మాజీ కౌన్సిలర్ లంకలత , మాతా .రమణ , డివి జగదీష్ , ఎ.శివ , సిగటాపు సుజాత , మంత్రి మంజుల , చిన్న తదితరులు పాల్గున్నారు.

## 3న సత్యదేవుని హుండీలు లెక్కింపు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు లెక్కింపు ఫిబ్రవరి 3వ తేదీన లెక్కించుటకు సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు యావన్మంది గ్రామస్థులకు,భక్తులకు తెలియజేయడమైనది.

## ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న మినీ పార్గ్ నందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గాంధీజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ముందుగా గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ రాయవరపు.భాస్కరరావు,డిసిసిబి డైరెక్టర్ శెట్టిబత్తుల.కుమార్ రాజా,కొండపల్లి. అప్పారావు, ధారా.వెంకటరమణ,బొబ్బిలి.వెంకన్న, కొల్లు. చిన్న,బత్తుల. రవికుమార్,కొండి.ప్రకాష్, బొబ్బరడ. సత్యప్రసాద్, దడాల.సతీష్,కాకరాపల్లి.శ్రీనివాస్ మరియు పంచాయతీ కార్యదర్శి బి.రామ్ శ్రీనివాస్ మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి



అచ్యుతాపురం : మండలంలో పలు ప్రాంతాలలో గురువారం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు . మోసయ్యపేటలో మహాత్మాగాంధీ విగ్రహానికి సిఐటియు నాయకులు రొంగలి రాము ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే స్థానిక గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి డి కోటేశ్వరరావు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే అవసోమవరం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సబ్బారపు నూకరాజు , విద్యార్థులు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళు లర్పించారు.

### ప్రతి ఒక్కరూ గాంధీ మార్గాన్ని అనుసరించాలి

డాబాగార్డెన్స్, ప్రేమ సమాజంలోని మినీ సమావేశ మందిరం లో మహాత్మ గాంధీ 72వ వర్ధంతి సభ మరియు కుష్టు వ్యతిరేక దినోత్సవము నిర్వహించినాము. ఈ కార్యక్రమానికి అతిధులుగా హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాలకు చెందిన మతగురువులు శ్రీమాన్ పి.రంగనాధాచార్యులు, ఎం.డి. హుస్సైన్ రిజ్వీ, రేవ్.జెపనీయః పీటర్లు- సమైఖ్యతకు చిహ్నంగా మహాత్మా గాంధీ చిత్రపటం ముందు జ్యోతిని వెలిగించి మహాత్మాగాంధి వర్ధంతిని ప్రారంభించారు. ప్రేమ సమాజము అధ్యక్షులు కంచర్ల రామబ్రహ్మం తదితరులు మౌనం పాటించి మహాత్మునికి ఘన నివాళు లర్పించినారు. అనంతరం అతిధులు ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ గాంధీ మార్గాన్ని అనుసరించాలని పేర్కొంటూ భారత దేశానికి మహాత్మా గాంధీ చేసిన అహింసా సేవలను కొనియాడారు. సభాధ్యక్షులుగా వ్యవహరించిన కంచర్ల రామబ్రహ్మం మాట్లాడుతూ ప్రేమ సమాజం మహాత్మా గాంధీ ఆశయాలతో నడుస్తుందన్నారు.

## అమ్మఒడిలబ్దిదార్లు పాఠశాల కమిటికి 1000విరాళం



పరవాడ:మండలకేంద్రమైన పరవాడలో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల (బాలుర) నందు పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటుచేసారు. పాఠశాలయాజమాన్యం కమిటి చైర్మన్ పైలహరేష్ అద్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి కమిటి సభ్యులు, ప్రదానోపాద్యాయురాలు పి.సురేఖ మరియు తల్లిదండ్రులుహజరై కొన్నివిషయాలుపై చర్చించి తీర్మానించుకున్నారు. అమ్మఒడి లబ్దిదారులు అందరూ పాఠశాల పారిశుద్యం నిర్వహణనిమిత్తము 1000పాఠశాల కమిటికి విరాళంగా ఇవ్వవలిసినదిగా తీర్మానించారు. ఈవిదంగా వచ్చినసోమ్మును యాజమాన్య కమిటిసేకరించి బ్యాంకులో వేయుటము జరుగుతుందనీ తీర్మానించుకున్నారు. దీంట్లోబాగంగా గురువారము విద్యార్డుల తల్లిదండ్రులు దేవాదులయోగాచారి,గేదెల లోకేష్ ,ఆర్లిగ్రీష్మ,బండారు రమేష్ తథితర్లు 1000చొప్పున విరాళంగా ఇచ్చారు.ఈవిరాళాలు పాఠశాలకమిటి అయిన ముగ్గుర్ని పర్యవేక్షించాలనీ తీర్మానించడమైనది.వీరిలో కమిటిచైర్మన్ పైలహరేష్ ,పైలఉమాదేవి,అర్ .నాగమణి తథితర్లును నియమించారు.

## మద్దాల గోవిందరాజులు మృతి

### మరణానంతరం నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు

అక్కయ్యపాలెం వాగ్దేవి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ఎం.వి.వి.సత్యనారాయణ తండ్రిగారైన మద్దాల గోవిందరాజులు ఈ ఉదయం 6.50 ని॥లకు నగరంలో గల ప్రైవేటు ఆసుపత్రిలో కన్ను మూసారు. గత కొంతకాలంగా శ్వాసకోస వ్యాధితో ఇబ్బంది పడుతున్నారు. వీరికి 85 సం॥లు, వీరికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. నగరంలో గల ఒక ప్రైవేటు బ్యాంకులో పదవి విరమణ చేసిన అనంతరం అక్కయ్యపాలెంలో వాగ్దేవి టాలెంట్ స్కూల్ ప్రైవేట్ పాఠశాలను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారు. వివిధ స్వచ్ఛంద సంస్థలలో సభ్యునిగా చేరి సంఘ సేవకులుగా మంచి పేరు సంపాదించారు. వీరి మరణానంతరం వీరి కుటుంబ సభ్యులు వారి నేత్రాలు దానం చేసారు. నగరానికి చెందిన ప్రముఖ కంటి వైద్యనిపుణులు డా॥ఎ.వి.ఎన్ చెట్టి సారధ్యంలో మెహిసన్ ఐ బ్యాంకు ప్రతినిధులు వీరి నేత్రాలను తీసుకొని కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అక్కయ్యపాలెం వాగ్దేవి స్కూల్ ప్రాంగణంలో గల వీరి పార్థీవ దేహాన్ని ప్రైవేట్ పాఠశాలల రాష్ట్ర అధ్యక్షులు ఎ.కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు, విశాఖ నగర ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు ఎం.వి.రావు, ప్రముఖ అధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, పాపాహోం అధ్యక్షులు పి.సత్యనారాయణ, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి వారి నిస్వార్థ సేవలను కొనియాడి వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలిపి సంతాపం వ్యక్తం చేసారు.

## రామచంద్రమ్మ పండుగ గోడపత్రిక అవిష్కరణ



పరవాడ:పరవాడ మండలము వాడచీపురుపల్లి గ్రామప్రజల అరాద్యదేవతైన శ్రీశ్రీశ్రీ రామచంద్రమ్మతల్లి పండుగ గోడపత్రికను మాజీ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, గ్రామపెద్దలు, నాయకులు చేతులు మిదగా గురువారము అవిష్కరించారు. అనంతరము మాజీఎంపిపి మాట్లడుతూ పిభ్రవరి 16,17,18తేదిల్లో రామచంద్రమ్మపండుగను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నామనీ తెలిపారు. ప్రతి ఏడాదిలాగే ఈఏడాది కూడా ఈపండుగను వైభవంగా నిర్వహించడము అన్వయితీగా వస్తుందనీ తెలిపారు. ఈకార్యక్రమంలో రామస్వామి,బురదరాజు, బూసఅప్పలరాజు,కూండ్రపు తాతాజీ,కృష్ణం నాయుడు, దళాయిరాము, కె.అప్పలనాయుడు,బండిముత్యాలు, ఈశ్వరావు ,శ్రీనువాసురావు తథితర్లు పోల్గోన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే యజ్ఞయాగాదులు

హైందవ సమాజంపై దాడి జరుగుతోంది

లోకకళ్యాణం కోసం నిశ్చలమైన మనస్సుతో పవిత్రంగా ఉండాలి

సోషల్ మీడియా వేదికగా శ్రీచరణుల వెల్లడి

విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాలు ప్రారంభం

యజ్ఞయాగాదులకు శ్రీకారం చుట్టిన పీఠాధిపతులు

హాజరైన టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు

జమ్మిచెట్టుకు ప్రదక్షిణతో వార్షికోత్సవాలకు అంకురార్పణ

ప్రత్యేక అతిథిగా ఒడిశా అసెంబ్లీ స్పీకర్ సూర్య నారాయణ్ పాత్రో

ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి అవంతి, ఎమ్మెల్యే అదీప్‌రాజు తదితరులు

విశాఖపట్నంః ఆంధ్ర రాష్ట్రం మేలు కోరుతూ విశాఖ శారదా పీఠంలో యజ్ఞ యాగాదులు చేపట్టామని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి తెలిపారు.

దేవదేవుడు శ్రీనివాసుడి ఆశీస్సులు దేశానికి ఉండాలన్న సంకల్పంతో శ్రీనివాస చతుర్వేద హవనం చేపట్టినట్లు వివరించారు. సోషల్ మీడియా వేదికగా హైందవ సమాజంపై జరుగు తున్న దాడి తీవ్రంగా ఉంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని తిప్పికొట్టాల్సిన బాధ్యత హిందువులపై ఉందన్నారు. గురువారం ఉదయం విశాఖ శ్రీ శారదా పీఠ ప్రాంగణంలో ఉదయం 8.00 గంటలకు గురువందనంతో ఈ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.



సంస్థకు చెందిన వేద పండితులు నియమనిష్టలతో యాగాన్ని చేపట్టారు. ఉదయం గురు వందనంతో వార్షికోత్సవాలకు పీఠాధిపతియైన శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి, ఉత్తర పీఠాధికారి స్వాత్మానందేంద్ర స్వామీజీలు శ్రీకారం చుట్టారు. పీఠం అనుష్ఠాన దేవతలు రాజశ్యామల అమ్మవారికి పూజలు చేశారు. మేధా దక్షిణామూర్తి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాలను సందర్శించారు. పవిత్రమైన జమ్మిచెట్టు చుట్టూ ప్రదక్షిణ చేయడం ద్వారా వార్షికోత్సవాలకు అంకురార్పణ చేశారు. విశాఖ శారదాపీఠంలో జరిగే యజ్ఞ యాగాదులలో వేద పండితులంతా నియమనిష్టలతో వ్యవహరించాలని కోరారు. లోక కళ్యాణం కోసం నిశ్చలమైన మనస్సుతో పవిత్రంగా ఉండాలని సూచించారు.





### శారదాపీఠం వార్షికోత్సవాలకు ఒడిశా స్పీకర్

విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాలకు ప్రత్యేక అతిథిగా ఒడిశా అసెంబ్లీ స్పీకర్ సూర్య నారాయణ్ పాత్రో హాజరయ్యారు. స్వామి స్వరూపానందేంద్ర ఆశీస్సులు అందుకుని యజ్ఞయాగాదల్లో పాల్గొన్నారు.

శ్రీనివాస చతుర్వేద హవనంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం శారదా పీఠం ప్రాంగణంలోని ఆలయాలను సందర్శించారు,

ఒడిశా స్పీకర్ తోపాటు మంత్రి అవంతి శ్రీనివాస్, ఎమ్మెల్యే అదీప్ రాజు, ఇతర ఉన్నతాధికారులు, తదితరులు విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.


ఐదు రోజుల పాటు సాగే ఉత్సవాలకు పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి, ఉత్తర పీఠాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి శ్రీకారం చుట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం చేపట్టిన శ్రీనివాస చతుర్వేద హవనంతోపాటు పీఠం ఆధ్వర్యంలో రాజశ్యామల యాగం కూడా వార్షికోత్సవాల్లో భాగంగా ప్రారంభ మైంది. టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు స్వయం గా ఈ యజ్ఞయాగాదులలో పాల్గొన్నారు. పండిత ప్రము ఖులు సుబ్బారెడ్డి దంపతులతో సంకల్పం చేయించి యాగానికి శ్రీకారం చుట్టారు. శ్రీచరణుల సమక్షంలో పుణ్యాహవచం, అగ్ని మధనం సాగింది. తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన శ్రీ వేంకటేశ్వర వేదాధ్యయన





## స్మార్ట్‌సిటీ పనులను వేగవంతం చేయాలి

### జిల్లాకలెక్టర్ అధ్యక్షతన జివిఎస్‌సిసిఎల్ 19వ బోర్డు సమావేశము



విశాఖపట్నం: గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్(జివిఎస్‌సిసిఎల్) 19వ బోర్డు సమావేశము జిల్లా కలెక్టర్ / ఛైర్మన్ వి.వినయచంద్ అధ్యక్షతన జివియంసి కమిషనర్ మరియు జివిఎస్‌సిసిఎల్ ముఖ్య కార్య నిర్వహణాధికారిణి డా.జి.సృజన ఆధ్వర్యంలో జివియంసి కార్యాలయములో నిర్వహించారు. ఈ సందర్భంగా బోర్డుకు సంబంధించిన వివిధ అంశములను చర్చించారు. జివియంసి ఇంజనీరింగ్ ఆధికారులను స్మార్ట్‌సిటీ పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్/ఛైర్మన్ ఆదేశించారు. కమిషనర్ డా.జి.సృజన మాట్లాడుతూ ఇప్పటివరకు పూర్తయిన ప్రాజెక్టుల వివరాలను తెలియజేయడంతోబాటు, ఇతర అంశములు గూర్చి జిల్లా కలెక్టరు వార్కి వివరించెను. ఈ కార్యక్రమములో జివియంసి ఉన్నతాధికారులు ప్రధాన ఇంజనీరు వెంకటేశ్వరరావు, ఛీఫ్ సిటీప్లానర్ విద్యుల్లత, పర్యవేక్షక ఇంజనీర్ (ప్రాజెక్టులు) వినయకుమార్, ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ పి.వేణ ఇండిపెండెంట్ డైరక్టరు, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు మేనేజరు జి.ఆనందరావు, వి.అప్పలనాయుడు సి.ఎఫ్.ఓ, కంపెనీ సెక్రటరీ సెబాంక్ సహా తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతినికేతన్‌లో వసంత పంచమి

అనకాపల్లిః పట్టణంలో ప్రశాంతి నికేతన్ పాఠశాలలో గురువారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. అక్షరాభ్యాస వేడుకలను ఈ సందర్భంగా నిర్వహించారు. సరస్వతి పూజా కార్యక్రమాన్ని ముందుగా ప్రారంభించారు. వివిధ గ్రామాలనుండి తల్లిదండ్రులు హాజరై తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. కరస్పాండెంట్ డివి శ్రీనివాసరావు, అగనంపూడి పాఠశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్, దంఫతులు ఈ పూజా



కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.

## వచ్చేది జనసేన ప్రభుత్వమే..

### నాగబాబు జోస్యం

ప. గోదావరిః బీజేపీ, జనసేన కలిసి 2024లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తాయని జనసేన నాయకుడు నాగబాబు తెలిపారు. గురువారం పశ్చిమ గోదావరి జిల్లాలో ఆయన పర్యటించారు.

రాష్ట్రాభివృద్ధికి భారతీయ జనతా పార్టీ, జనసేన కలయిక చాలా ముఖ్యమని సినీ నటుడు, జనసేన నాయకుడు నాగబాబు అన్నారు. 2024లో బీజేపీ, జనసేన కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తాయని జోస్యం చెప్పారు. గురువారం (జనవరి 30) పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించిన నాగబాబు అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు ఏది రద్దు చేస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని నాగబాబు చెప్పారు.

పశ్చిమగోదావరి జిల్లాలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉన్నాయని నాగబాబు విమర్శించారు. ఇక్కడి రోడ్ల మీద ప్రయాణం చేయడం కంటే హెలికాప్టర్లు కొనుక్కొని ప్రయాణించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. నాగబాబు 2019 ఎన్నికల్లో పశ్చిమ గోదావరి జల్లా నర్సాపురం లోక్‌సభా స్థానం నుంచి జనసేన తరపున పోటీ చేసిన విషయం తెలిసిందే.

సినీ నటుడు పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ ఇటీవలే బీజేపీతో పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. రాబోయే స్థానికల సంస్థల ఎన్నికల నుంచి వచ్చే సార్వత్రిక ఎన్నికల వరకు బీజేపీతో పొత్తు కొనసాగుతుందని ఇరు పార్టీలు ప్రకటించాయి. 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కలిసి పని చేస్తాయని ప్రకటించాయి. తాజాగా, పవన్ కళ్యాణ్ సోదరుడైన నాగబాబు సైతం 2024లో తమ ప్రభుత్వమే ఏర్పడుతుందని చెప్పారు.

## ప్రపంచ శాంతికి గాంధీ మార్గం ఒక్కటే పరిష్కారం

### మహాత్మా గాంధీకి గీతం నివాళి



సాగర్‌నగర్ః జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం నివాళులు అర్పించింది. గీతం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు, గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, స్కూల్ డైరక్టర్ డాక్టర్ బి.నళిని, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరక్టర్ ప్రొఫెసర్ కె. మోహన్, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ కె.వీరభద్రం తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పుష్పగుఛ్చాలు ఉంచి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ ప్రపంచ శాంతికి గాంధీ మార్గం ఒక్కటే పరిష్కారమన్నారు. ఉన్నత విలువలు, సాధారణ జీవితం పర్యావరణ సమస్యలను దూరం చేస్తుందన్నారు. యువతరం గాంధీ తత్వాన్ని లోతుగా అవగాహన చేసుకోగలిగితే దేశ ప్రగతికి దారి తీస్తుందన్నారు. కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు, అద్యాపకులు పాల్గొన్నారు.

## 'చంద్రబాబు వేయి పడగల విష సర్పం'

విశాఖపట్నం: చంద్రబాబు వేయి పడగలు ఉన్న మహా విష సర్పమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు అన్నారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ.. రాయలసీమ, ఉత్తరాంధ్రలపై చంద్ర బాబు విషం కక్కుతున్నారని మండిపడ్డారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అక్కసుతో ఉత్తరాంధ్ర ప్రజలపై కక్ష సాధిస్తున్నారని వీరభద్రరావు అన్నారు.అలాంటి చంద్రబాబుకు 23 సీట్లు ఇచ్చి ప్రజలు ప్రతిపక్షనాయకుడిగా చేసి తప్పు చేశారన్నారు. గతంలో ఎన్టీఆర్ బోఫోర్స్ కుంభకోణానికి వ్యతిరేకంగా ఎంపీలును రాజీనామా చేయించి మెప్పు పొందారని గుర్తు చేశారు.



VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com